రిజిష్టరు నెం. H 45 స్థాపన 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 4-10-1960 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు
శుక్రవారం 7 నయాపైసలు

భారతభూగర్భశాస్త్ర ప్రవీణునికి జర్మనీగౌరవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3; వాన్కోవర్‌లోని జర్మన్ భూగర్భ శాస్త్ర సంఘం కార్యనిర్వాహకవర్గం జాయింట్‌గా (బవేరియా)లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో డా॥ డి.ఎన్. వాడియా, ఎఫ్.ఆర్.ఎస్.ను, ఆసంఘం గౌరవ ఫెలోగా నియమించింది.

భారతదేశంలో భూగర్భశాస్త్ర పరిశోధనా రంగములో ఆయన సాధించిన విజయాలకూ, యీరంగంలో అంతర్జాతీయసహకారం సాధించడంలో ఆయన సాగించిన కృషికీ పరిగణనగా యీ సంఘం యీనిర్ణయం చేసింది.

డాక్టర్ వాడియా ప్రస్తుతం భారత ప్రభుత్వ అణుశక్తి శాఖలో భూగర్భశాస్త్ర సలహాదారుగా పనిచేస్తున్నారు.

10/12/62

మూడు ప్రాథమికావసరాలు !

అహ్మదాబాద్, అక్టోబర్ 3

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి మూడు ప్రధానావశ్యకాలున్నాయి. అవి పంచాయతీపాఠశాలసహకారసంఘం స్థానిక స్వపరిపాలనకుపంచాయతి ప్రాతిపదికయూనిట్, ప్రతిగ్రామంలో పంచాయతీ నెలకొంటేగాని ప్రజాస్వామ్యం పూర్తిగా పరిణతి పొందగలదు. అని గుజరాత్ పరిశ్రమల మంత్రి మానిక్‌లాల్ షా అన్నారు.

జిల్లా స్థాయిలో జరిగిన పంచాయతీ పోటీలో శాలోడ్, ఇల్లోడ్ అనే గ్రామాలకు బహుమతుల పంపిణీచేయుచూ పైవిధంగా తెలిపారు.

ప్రపంచఉద్రిక్తతల సడలింపుకు అగ్రనాయక కృషి అవసరం

మంచి సాహిత్యాన్ని చౌకధరకు అందించే కృషి

గ్రంథాలయాల అభివృద్ధితో పాటు జరగాలని కేంద్ర మంత్రి డా॥ శ్రీ మాలి

దక్షిణాసియాదేశాల నిపుణుల మహాసభ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 3

8 దక్షిణాసియా దేశాల నుండి సుమారు 50 మంది గ్రంథాలయ శాస్త్రంలో ప్రవీణులైన వారు దక్షిణాసియా ప్రాంతీయ గోష్ఠి జరిపి గ్రంథాలయాల నిర్వహణ, అభివృద్ధిపై నేడిక్కడ చర్చ ప్రారంభించారు. యునెస్కో వంటి అంతర్జాతీయసంస్థల ప్రతినిధులు కూడ అందున్నారు.

'యునెస్కో' భారత ప్రభుత్వం సమిష్టిగా ఏర్పాటు చేసిన యీ గోష్ఠి 12 రోజులపాటు కొనసాగుతుంది.

కేంద్ర విద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి యీ గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ గ్రంథాలయాలకు పుస్తకాల్ని ఎంచుకోవలసిన అవసరాన్ని నొక్కివెప్పారు. సరియైన ఎంపిక ఉపయోగాన్ని వివరించారు.

విద్యాభివృద్ధికి- ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో గ్రంథాలయాల విలువను ఆయన పేర్కొన్నారు. విద్య ఉచితం, నిర్బంధం అయినప్పుడు విశ్వజనీయమైన గ్రంథాలయ విధానం అవసరమౌతుందన్నారు.

భారతదేశంలో ప్రస్తుతం 32 వేల గ్రంథాలయాలున్నవనీ, అయితే వీటిలో చాలవాటి పరిస్థితి సరిగాలేదని డా॥ శ్రీమాలి అన్నారు సమాజాభివృద్ధి కార్యక్రమం గ్రంథాలయాల అభివృద్ధికి కూడ దోహదం చేసిందన్నారు. గ్రంథాలయాల అభివృద్ధితో పాటు మంచిసాహిత్యాన్ని చౌకధరకు అందించవలసిన అవసరంఉందని ఆయనన్నారు. మంచి శాస్త్రీయ సాంకేతిక సాహిత్య సృష్టికి భారత ప్రభుత్వం కొన్ని విదేశీ ఏజన్సీలతో ఏర్పాటు చేస్తున్నదనీ, ఆ పుస్తకాలు త్వరలో అభిస్తాయనీ ఆయనన్నారు.

దంపుడు బియ్యం పరిశ్రమ కేంద్రాలు

నగరంలో అక్టోబర్ 2న మూడింటి ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టో 3

చంచల్‌గూడా, విఠల్ మందిర్, ముషీరాబాద్‌లందు హైదరాబాదు దంపుడు బియ్యం పారిశ్రామిక సహకారసంఘ కేంద్రాలు ఏర్పరచబడినవి. చంచల్‌గూడా కేంద్రాన్ని నిన్న ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో చిన్నతరహా పరిశ్రమల మంత్రి రాజధాని నగరంలోని వివిధ బస్తీలలో నిరుద్యోగ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు విఠల్ మందిర్ యూనిట్‌కు అహ్మదలీఖాన్ ఎం. ఎల్. ఎ. ప్రారంభోత్సవం చేశారు. ముషీరాబాద్ సబ్ కమిటీకిగూడా వీరే ప్రారంభోత్సవం చేశారు.

ఆదిలాబాద్ జిల్లా పరిస్థితిలో అభివృద్ధి

ఆదిలాబాద్, అక్టో 3

ఇటీవల అన్ని తాలూకాలలోనూ చెప్పుకోదగినన్ని వర్షాలు పడటంవలన ఆదిలాబాద్ జిల్లాలోని ఖామ పరిస్థితి మెరుగైనది. అయితే చెప్పుకోదగినంత నిండలేదు. అధికారులు సహాయ చర్యల్ని కొనసాగిస్తున్నారు. రు 3 లక్షలు ఖర్చుచేయబడింది. కలక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి పరిస్థితిని ఎదుర్కొడానికి అధికారులకు తగు ఉత్తర్వు లిచ్చారు.

ఇంగ్లీషుతోబాటు హిందీ వాడకం

ఢిల్లీ పాలక సంఘం తొలి యేర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టో 3

ఢిల్లీ పాలక సంస్థ అధికార పత్రాలలో ఇంగ్లీషుతోబాటు హిందీని కూడా వాడకం ప్రారంభించింది.

ఇంతవరకూ నిరుపయోగ సన్నాహక చర్యలనుబట్టి హిందీని ఎంత వరకూ వాడుక చేయాలి అన్న విషయం ఆధారపడి వుంటుంది. అయితే ఇంతవరకూ గడించిన అనుభవం దృష్ట్యా ఢిల్లీ చీఫ్ కమీషనర్ యీ ప్రణాళికను సమీక్షించి, తగు సర్దుబాట్లు చేస్తారు.

ఢిల్లీ పాలక సంస్థ ఉర్దూ ప్రతిపత్తిని కూడా గుర్తించారు. ఉర్దూలోవచ్చిన పిటీషన్లకు ఉర్దూలోనే జవాబు ఇచ్చేందుకు యేర్పాట్లు జరిగాయి. ప్రకటనలూ, టెండర్ నోటీసులూ హిందీలోనూ, ఉర్దూలోనూకూడా ప్రచురించబడతాయి. కోర్టు సమన్లు కూడా ఉభయభాషలలోనూ ముద్రించబడతాయి.

భారత రాజ్యాంగంలో 343 (1) అధ్యాయంక్రింద ఉత్తర్వులూ, నియమాలూ, నిబంధనలూ, బైలాలూ ఇంగ్లీషులో ప్రచురింపబడాలి. కేంద్ర గెజెటులో ఢిల్లీ భాగం అందువల్ల ప్రస్తుతానికి ఇంగ్లీషులోనే వెలువడుతుంది.

అయితే 1961 అగస్టు 16 వ తేదీ నుంచి ముఖ్యమైన శాసనాల, ఉత్తర్వుల, నియమ నిబంధనల హిందీ, ఉర్దూ అనువాదాలు కూడా వెలువరించాలని తలపెట్టబడింది. ఢిల్లీలో ఓటర్ల జాబితాలు ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలలో ముద్రించబడతాయి.

ఢిల్లీ పాలక సంస్థలో ఉద్యోగంలో చేరడానికి హిందీ తెలిసివుండాలన్న నిబంధన లేదు. అయితే, ఉద్యోగంలో చేరిన రెండు సంవత్సరాల అనంతరం వారు సాధారణంగా హిందీలో ఒక పరీక్షకు హాజరు కావలసి వుంటుంది.

కాశ్మీర్‌కు వెళ్ళిన ఆంధ్ర సాంస్కృతిక బృందం

నగరానికి తిరిగిరాక

హైదరాబాద్, అక్టోబర్ 3

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కాశ్మీర్‌కు పంపిన సాంస్కృతిక బృందం నేటి ఉదయం హైదరాబాద్‌కు తిరిగివచ్చింది. శ్రీనగర్‌లో జరిగిన సాంస్కృతిక కోత్సవంలో ఇది ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించినది.

ఆంధ్రప్రదేశ్ కళాకారులు ప్రదర్శించిన సంగీత నృత్య తదితర కార్యక్రమాలు బహుజనుల ఆకర్షించి అందరి మన్ననల అందుకున్నవి.

లంచంతీసుకున్నందుకు రెండేళ్ళ కఠిన శిక్ష

న్యూఢిల్లీ, అక్టో 3

లక్నోలో ఉత్తర రైల్వే ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారంలో గుమాస్తా శ్రీ కృష్ణకుమార్ శ్రీవాత్సవా ఒక ఉద్యోగం భర్తీచేయడం విషయంలో ఒక వ్యక్తిని ఇంటర్వ్యూకు రమ్మనిలేని పంపి 20 రూపాయల లంచం పుచ్చుకున్నందుకు రెండేళ్ళ కఠినశిక్ష, 100 రూపాయల జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు కఠినశిక్ష విధింపబడ్డది.

ఐదు రాజ్యాల తీర్మానామోదానికి నెహ్రూ విజ్ఞప్తి

రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేనసచార్ అక్టోబర్ 2 వ తేదీన రాజధాని నగరంలోని దత్తానగర కాలనీలో జాతీయపారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమితి నియమావళి సవరణ వివాదాలకు దారితీయని విధంగా జరగాలని సూచన

సమితి జనరల్ అసెంబ్లీలో భారత ప్రధాని ప్రసంగం

న్యూయార్క్, అక్టోబర్ 3

ప్రపంచ ఉద్రిక్తతల సడలింపుకు దోహదకారిగా యు. ఎస్. అధ్యక్షులు ఐజెన్‌హోవర్ రష్యాప్రధాని కృశ్చేవ్ తమ సంబంధాల పునరుద్ధరించుకోవాలని ఐదు తటస్థరాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీ వీలయినంత త్వరలో ఆమోదించాలని భారతప్రధాని నెహ్రూ నేడు కోరారు.

అగ్రనాయకులిరువురూ సమావేశమైనంతనే అన్ని సమస్యలకు ఇంద్రజాలంలా పరిష్కారం లభించగలదని తాము భావించకపోయినను దీర్ఘ కృషి ప్రయత్నంతోనే ఏదైనా సాధ్యమైనా ప్రస్తుత సంక్షుభిత స్థితిలో అగ్రరాజ్యాలు ఏకొద్ది ప్రయత్నంచేసినా ఎక్కువ ఫలితం ఉండగలదని అంతా ఆశిస్తున్నారన్నారు శ్రీ నెహ్రూ.

98 సభ్యత్వ దేశాలుగల సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రధాని క్రోధం విద్వేషంతో అంతర్జాతీయ సంబంధాలు కలుషితమైనాయని ప్రపంచ సమస్యలకు పరిష్కారాన్ని వెదకడానికి ఈ స్థితిలో ఏదైనా మార్గాన్ని వెదకాలని అభిలషిస్తున్నామని అన్నారు.

అమెరికా రష్యాల మధ్యగల విభేదాలే నేటి ప్రపంచ ప్రధాన సమస్యలకు మూలమని ఇవి ఏకపక్షకృషివల్ల పరిష్కరింప సాధ్యమని తాము భావించడం లేదని ప్రపంచం నలుమూలల నుండి ఇక్కడ సమావేశమైన దేశాల ప్రతినిధులు ఉభయుల సమావేశాన్ని ఉభయులు సమాలోచించుకొనడాన్ని కోరుతున్నారని నెహ్రూ సూచించారు.

నేటి పరిస్థితుల దీర్ఘకాలం కొనసాగనివ్వరాదని అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధంవల్ల అంతర్జాతీయ రాజకీయ వాతావరణం మరీ కలుషితమై పోతున్నదని భారత ప్రధాని అన్నారు. నిరాయుధీకరణ నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్య అని దీనిని సంపూర్ణంగా ఒకేతడవ సాధించడం సాధ్యంకాదని బతీ ఈ ధ్యేయాన్ని చేరుకొనడానికే ముందుకు ఒకొక అడుగు వేయాలని అన్నారు. సమితి ఈ సమస్యను పరిష్కరింప జాలకపోతే దాని ప్రధానోద్దేశ సాధనలోనే విఫలం కాగలదని నుడివారు.

యుద్ధాలులేని ప్రపంచం

నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు:- పైన్స్ సాంకేతిక విజ్ఞానం ప్రసంధానాన్ని ఏవిధంగా సన్నిహితం చేసిందో విధ్వంసకప్రమాదాన్నిగూడా అదేగ్రేడికి తెచ్చింది. రానున్న మూడు నాలుగు సంవత్సరాలలో నిరాయుధీకరణను సాధించాలి. చిన్నా పెద్ద ప్రతి ఒక్క దేశం ఈ సమస్యతో సంబంధాన్నికల్గి ఉన్నది. సమితి ద్వారానే ఏ కృషి అయినా జరగాలి. అదే పూర్తి ప్రపంచానికి ఈ రోజుల్లో ఆశాజ్యోతిగా ఉన్నది. యుద్ధాల నివారణకుక్లిష్టతల సడలింపుకు సమితి చేస్తున్న కృషి ప్రశంసనీయం. సమితిలో సభ్యత్వ రాజ్యాల సంఖ్య పెరుగుతున్నందువల్ల దీని పూర్వస్వరూపంమారిపోతున్నది. సమితి వ్యవస్థలో క్రమంగామార్పులు తీసుకొని రావడంలో ఎవరికీ అభ్యంతరం ఉండబోదు. కాని అవి వివాదాలను పెంచేవిగా ఉండరాదు. ఆవిధంగా జరిగితే సమితి ఆశయం "యుద్ధాలులేని ప్రపంచం" సాధ్యం కాబోదు యుద్ధాల నివారణకు గల మూలకారణాలతొలగించాలి. అందుకు నిరాయుధీకరణ దోహదకారి కాగలదు.

కాంగో సమస్య

కాంగో సమస్యను ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ అక్కడ ప్రస్తుతంగల ఎన్నుకోబడిన పార్లమెంటు పనిచేయడానికి సమితి తోడ్పడాలని సమితిజనరల్ అసెంబ్లీ అవసరమైన ఒక ప్రతినిధి వర్గాన్ని పంపి అక్కడ ఏమైనా విదేశ సైన్యాలు ఉన్నాయో లేదో అట్టి విదేశీ శక్తులు కాంగో స్థానిక వ్యవహారాలు ఎంతవరకు జోక్యం కల్గించుకుంటున్నాయో విచారించాలని కోరారు. భద్రతామండలి కాంగో నుంచి బెల్జియం సైన్యాలు ఉపసంహరింపబడాలని నిర్ణయించినా అదిసరిగా అమలు జరుపబడినటులు తాము తలచడంలేదని అన్నారు. నెహ్రూ కాంగో సమస్యను ప్రస్తావించినప్పుడు పలువురు హర్షధ్వానాలు చేశారు.

కాంగో పరిస్థితి సమితి కార్యతల ఇనుమడింప చేసినదని అన్నారు. శ్రీ నెహ్రూ అల్జీరియా సమస్యను గూడా ప్రస్తావించారు. ఆదేశములో సాగుతున్న అంతర్యుద్ధాన్ని అంత మొందించి త్వరలో వారికిస్వాతంత్ర్యం అభించేలా చూడాలని కోరారు.

కృశ్చేవ్ ప్రసంగం

భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 8-14 నిముషాలకు సంయుక్త రాజ్యసమితి సర్వసభ్యసమావేశం ప్రారంభమైనప్పుడు కృశ్చేవు తొలి వక్తగా ప్రసంగించాడు. నేటి ప్రసంగంలోకూడా కృశ్చేవు సమితిప్రధాన కార్యదర్శినివిమర్శించారు. సంయుక్త రాజ్య సమితి మరియు భద్రతామండలి తీసుకునే అన్ని నిర్ణయాల అమలు జరపడం నిర్వచించడం ఒకరి చేతిమీదుగానే సాగరాదన్నారు. కాంగోలో సమితి ప్రధాన కార్యదర్శి పాత్ర వాస్తవంగా విచారకరంగా ఉన్నదన్నారు.

భద్రతామండలి మరియు సమితి సెక్రటేరియట్ వేరుగా ఏర్పరచబడి ఉంటే కాంగోలో ముఖ్యంగా క్లిష్టమైన సంఘటనలు జరిగిఉండేవికావని వలస పెత్తందార్లు అధికారాన్ని తిరిగి లాగుకోలేక పోయేవారని ఒకవేళ వారలాచేసినా సమితి దళాలు వారిని నెట్టివేసి కాంగోప్రజలు చట్టబద్ధంగా ఎన్నుకున్న పార్లమెంటు ప్రభుత్వం సవ్యంగా పనిచేయగలిగేటి పరిస్థితులు సృష్టించిఉండేవని కృశ్చేవు తెలిపారు.

హామర్షెల్డుకన్నా మరో అర్హమైన వ్యక్తిని ఆ స్థానంలో నిలుపాలని కోరారు.

సమితి, భద్రతా మండలి, ప్రధాన కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నటుల కాన్పిస్తున్నదన్నారు. ఇంతవరకు యునైటెడ్ స్టేట్సు సమితిలో బలమైన పక్షంగా వ్యవహరించ గలిగినా ఇప్పుడు సోవియట్ యూనియన్ మరియు యునైటెడ్ స్టేట్సు గ్రూపులు సమితిలో సమస్థాయిలో ఉన్నాయని వీనికన్నా శాంతికాముక రాజ్యాల న్యాయశక్తి బలం పెరుగుతున్నదని ఈ సత్యాన్ని గ్రహించి నది సమితి సవ్యంగా పనిచేయజాలదని దాని ప్రాధాన్యాన్ని కోల్పోగలదని సోవియట్ ప్రధాని అన్నారు.

జనాభా లెక్కల వివరాలు

1961 మార్చిలో తిరిగి నమూనా తనిఖీ

న్యూఢిల్లీ, అక్టో 3

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 10 నుంచీ మార్చి 5 వరకూ జనాభా లెక్కల సేకరణ ముగిసిన వెంటనే సేకరించిన సమాచారం సరైనదో కాదో తనిఖీ చేస్తారు.

ఈ నమూనా తనిఖీకి గ్రామ ప్రాంతాలలోనూ నగర ప్రాంతాలలోనూ ప్రతి వెయ్యి ఇళ్ళలోనూ ఒక ఇంటిని ఎంచుకుంటారు. ఆ తనిఖీ పని సెన్సస్ సూపర్‌వైజర్లకు అప్పగించబడుతుంది. తర్వాత తొలి ఫలితాలు 1961 మార్చి 25న ప్రకటిస్తారు. ఫిబ్రవరి, మార్చినెలలలో మంచుమూలంగా వెళ్లడానికి వీలులేని ప్రాంతాలలో లెక్కల సేకరణకు ఒక ప్రత్యేక పద్ధతి రూపొందించారు. అట్టి ప్రాంతాలలో ఈఅక్టోబరు లోగానే లెక్కల సేకరణ పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆ ప్రాంతాల నుంచి వచ్చిపోడానికి పర్మిట్లు యిచ్చి కొన్ని తనిఖీ కేంద్రాలను నెలకొల్పి అజ్ఞాయితీ చేస్తారు. ఈ శాన్య సరిహద్దు ప్రాంతం, నాగ పర్వతాలలోని ట్యూన్‌సాంగ్ ప్రాంతాలలో జనాభా లెక్కల సేకరణ ఈ సంవత్సరం మొదట్లోనే ప్రారంభమైంది.

తలకాయలను లెక్కవేయడమే గాక మన రెండు పంచవర్ష ప్రణాళికలూ ప్రజలపై కలిగించిన ప్రభావంకూడా తెలుసుకోడం ముఖ్యం. ప్రజల వృత్తుల విషయంలోనేమి జీవిత ప్రమాణాలలో కలిగిన మార్పులేమి తెలుసుకోడం జరుగుతుంది.

జనాభా లెక్కల ప్రశ్నావళి 1872 లో తొలిసారి ఒనాభా లెక్కల సేక

(చివరి పేజీ చూడండి)

ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపు

రు. 20 లక్షలతో ప్రత్యేక రిజర్వు నిధి

కొత్తఢిల్లీ, అక్టో 3

యజమానులు వాటాదారునిభాతాకు పూర్తిడబ్బును చెల్లించడంలో విఫలమైన పక్షంలో వాటాదారులేక అతని నామినీలకు తోడ్పడే నిమిత్తం రు. 20 లక్షలతో ప్రత్యేక రిజర్వు నిధిని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీముక్రింద భారత ప్రభుత్వం ఏర్పరచినది.

యజమానులు ఉద్యోగి నుండి ప్రావిడెంట్ ఫండ్ వాటాను వసూలుచేసి పూర్తిగా కాని కొంతభాగం కాని ఆ డబ్బును తాము చెల్లించాల్సిన భాగముతోపాటు జమకట్టకపోయినచో ఈ స్కీమునుండి వైదొలగే ఉద్యోగులకు వారి భాతాకు యజమానులు చెల్లించిన మొత్తం పూర్తిగా వెంటనే చెల్లించి వేయబడగలదు.

ఉద్యోగి ప్రావిడెంట్ ఫండ్ నుండి రావలసిన మిగతా డబ్బు స్పెషల్ రిజర్వు ఫండ్‌నుండి ఈవిధంగా చెల్లింపబడుతుంది.

(1) ఉద్యోగికి రావలసిన బకాయాలో 5) శాతం స్పెషల్ రిజర్వు ఫండు నుండి ఆతనికిగాని లేక ఆతని వారసులకుగాని ఇవ్వబడునుంది.

(2) యజమాని నుండి రావలసిన బకాయాలో 50శాతం వసూలు చేయబడిన తర్వాత ఉద్యోగికి లభించవలసిన బకాయాలో మరో 25 శాతం చెల్లించబడుతుంది.

(3) మిగతా 25 శాతం ఉద్యోగికి లేక ఆతనివారసులకు యజమానినుండి రావలసిన మిగతా 50 శాతం వసూలును అనుసరించి అనిష్పత్తిలో చెల్లింపబడుతుంది. స్పెషల్ రిజర్వు ఫండు నుండి ప్రస్తుతం ఈ నిమిత్తమే డబ్బు చెల్లింపబడుతుంది:-

(1) 55 సంవత్సరాల వయస్సున ఉద్యోగి రిటైర్ చేయబడినప్పుడు, (2) ఉద్యోగి మరణించినప్పుడు, (3) ఉద్యోగి పూర్తిగా అశక్తుడై శాశ్వతముగా ఉద్యోగం చేయజాలనప్పుడు మెడికల్ సర్టిఫికెట్ పై.

మహాత్మా గాంధీ రచనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ తాలూకు ప్రచురణల శాఖ మహాత్మాగాంధీ రచనల నాల్గవ సంపుటిని యీ మధ్య వెలువరించింది. 19.3-1905 సంవత్సరాలమధ్య మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికాలో సాగించిన కృషిని వివరించే అమూల్యమైన అధికార పూర్వక సమాచారం యిందులో పొందుపరచబడింది.

రష్యాలో నేపాల్ పార్లమెంటు సభ్యుల పర్యటన

మాస్కో, అక్టోబర్ 3

నేపాలు పార్లమెంటు దిగువ సభ అధ్యక్షుడయిన దుంబార్ బహాదూర్ సింగ్ నాయకత్వంలో సోవియట్ దేశంలో పర్యటిస్తున్న ప్రతినిధి వర్గం లెనిన్‌గ్రాడ్, మాస్కో నగరాలలోని విశేషాలను సందర్శించింది.

ఆ ప్రతినిధివర్గ సభ్యులు "మాస్కోవిచ్" చిన్న కార్లను ఉత్పత్తి చేసే యంత్రాగారాన్ని సందర్శించారు. "మాస్కోవిచ్" చిన్న కార్లు ఇప్పుడు 40 దేశాలకు సరఫరా చేయబడుతున్నాయి.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు,	అక్టోబర్ 3	
ప్రారంభము	31.	36
ముగింపు	31.	[illegible]

సంఘసేవకు స్త్రీల ఇతోధిక దీక్ష

అవసరమని గవర్నర్ సతీమణి ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబర్ 3

గుడిసెలలో నివసించే వెనుకబడిన వర్గాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సాంఘిక సంక్షేమానికి స్త్రీలు అధికంగా కృషి చేయాలని శ్రీమతి లలితా సచార్ పిలుపు ఇచ్చారు.

బర్కత్ పూరాలో మూడురోజుల పాటు జరిగిన ఆంధ్ర యువతీ మండలి రజతోత్సవాల ముగింపు సమావేశములో శ్రీమతి సచార్ ప్రసంగిస్తూ సంఘ సేవపట్ల మహిళలు తమ దృష్టిని కేంద్రీకరించాలని కోరారు ఏ మురికి పేటలకైనా వెళ్ళి శుభ్రంగా ఆరోగ్యంగా ఎలా జీవించాలో చెప్పడానికి తాము ఎప్పుడూ సంకోచింపమన్నారు. సంఘపు పై స్థాయిలలో తిరిగి సమాజ సేవచేస్తున్నామని తలచిన ప్రయోజనంలేదని ప్రేమ సుహృద్భావం సానుభూతిని దళిత వర్గాలపట్ల ప్రదర్శించాలని అన్నారు. ఆంధ్ర యువతీమండలి సంస్థాపకులను ప్రశంసిస్తూ శ్రీమతి సచార్ ఈ సంస్థ ముమ్ముందు ఇంకా బాగా రాణించి సంఘసేవ చేయాలని కాంక్షించారు

తొలుత వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులివ్వబడినవి.

"భారతదేశ పుష్పాలు"

తుర్కుమెన్ భాషలో పద్య సంపుటి

అష్కాబాద్, అక్టోబర్ 3

కరాసిత్ లియేవ్ అనే తుర్కుమెన్ కవి రచించిన పద్య సంపుటి తుర్కుమెన్ భాషలో "భారతదేశ పుష్పాలు" అనే శీర్షికతో ప్రచురించబడింది

1956 లో భారతదేశంలో జరిగిన ఆసియా రచయితల ప్రథమ మహాసభకు కరాసిత్‌లియేవ్ వెళ్లారు. భారతీయ సంస్కృతీ సేవకులను కలుసుకున్నప్పుడు తనలో ఏర్పడిన అభిప్రాయాలనూ ప్రాచీనసంస్కృతికి నిలయమైన భారత దేశములో పర్యటిస్తూ, ఆతిథ్య సత్కారాలతో ముంచెత్తే క్రమశీలురైన ప్రజలను కలుసుకున్న నాటి అనుభవాలనూ ఆయన తన పద్యాలకు ఆధారంగా చేసుకున్నారు. -(టాస్)

పబ్లిక్ గ్రంథాలయాలకు గ్రంథాల సప్లయి

ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

1954 వ సంవత్సరపు పబ్లిక్ గ్రంథాలయాలకు (గ్రంథాల బట్వాడా చట్టం) 1956 లో సవరించబడిన చట్టాల దృష్ట్యా భారత దేశంలో పత్రికరణలయినగ్రంథాలు, పత్రికలు పత్రికరణకర్తలకలకత్తాలోనిజాతీయ గ్రంథాలయానికి, ఆ చట్టంలోపేర్కొనబడిన మరో మూడు గ్రంథాలయాలకు పంపవలసివున్నదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ పత్రికటనలో ఇంకా ఇలా వుంది:-

ఇప్పటి వరకూ రెండు పబ్లిక్ గ్రంథాలయాలపేర్లు మాత్రం ప్రకటించబడ్డాయి. అవిఇవి:- కన్నమెరా పబ్లిక్ లైబ్రరీ, ఎగ్మూరు, మద్రాసు, సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ, టౌన్‌హాల్ బొంబాయి. మూడవ పబ్లిక్ లైబ్రరీ పేరు ప్రకటించవలసి వున్నది.

అయితే అనేక మంది ప్రచురణ కర్తలు ఇప్పుడు లేనటువంటి నేషనల్ సెంట్రల్ లైబ్రరీ, న్యూఢిల్లీకిగాని న్యూఢిల్లీలోని కేంద్ర కార్యదర్శి శాలయం గ్రంథాలయానికిగాని ఆ గ్రంథాలను పంపుతున్నట్లు తెలియ వచ్చింది పై చట్టం క్రింద ఆ విధంగా పంపనవసరంలేదు.

న్యూఢిల్లీలో ఒక పబ్లిక్ లైబ్రరీ పేరు ప్రకటించేంతవరకూ న్యూఢిల్లీలోని ఏ సంస్థకూ చట్టంక్రింద గ్రంథాలను పంపనవసరం లేదనీ, కలకత్తాలోని నేషనల్ లైబ్రరీకి, మద్రాసులోని కన్నమెరా లైబ్రరీకి బొంబాయిలోని సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీకి ఉచిత ప్రతులను పంపితే చాలుననీ తెలియజేయడమైనది.

మాస్కోకు భారత కమ్యూనిస్టు ప్రతినిధివర్గం

బొంబాయి, అక్టోబర్ 3

నవంబర్ ప్రారంభంలో మాస్కోలో జరుగనున్న ఇరువది దేశాల కమ్యూనిస్టుపార్టీల మహాసభలో పాల్గొనడానికి ఐదుగురు సభ్యుల ప్రతినిధివర్గాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ పంపుతున్నది.

దేశాభ్యుదయ కార్యక్రమాల విజయం

గ్రామీణ ప్రజలు ఉత్సాహంతో పాల్గొనడంపై ఆధారపడి ఉంటుందని శ్రీ చ్యవన్

బొంబాయి, అక్టో 3

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ నేడిక్కడ మహారాష్ట్రప్రభుత్వం "ప్రజాస్వామ్య వికేంద్రీకరణ"పై ఏర్పాటు చేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ దేశంలో గ్రామసంక్షేమం, గ్రామాభివృద్ధి కార్యక్రమం జయప్రదం కావాలంటే గ్రామీణ ప్రజలు అందుఉత్సాహంతో పాల్గొనడం చాల అవసరమన్నారు.

జిల్లా, యింకా క్రింది స్థాయిలోని సంస్థలకు ఎక్కువ అధికారాలిచ్చే ప్రశ్నను బల్వంతరాయ్ మెహతా కమిటీ నివేదిక దృష్ట్యా పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు.

మద్రాస్ బ్యాంకు హత్యకేసు

పాకిస్తాన్‌లో హంతకుని అరెస్టు

కరాచి, అక్టోబర్ 3

మద్రాస్‌లోని ఒక బ్యాంకుఉద్యోగి అయిన సూర్య నారాయణ హత్య సందర్భంగా పోలీసులు వెదకుతున్న గోవిందర్ సింగ్ సింధు హైదరాబాదులో అరెస్టుచేయబడినాడు. భారత పౌరుడయిన గోవిందర్ సింగ్ గత 2 సంవత్సరాలుగా పాస్‌పోర్టు లేకుండా పాకిస్తాన్‌లో ఉంటున్నాడు.

కేంద్ర ఉపాధి సౌకర్యాల పరిశీలన సంఘం

గ్రామసీమలలో ఉపాధిసౌకర్యాలను విస్తరింపచేయాలనిసిఫార్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

మిల్లుల మూసివేత ఫలితంగా అందులో పనిచేస్తున్నవారు నిరుద్యోగులై పరిస్థితి క్షీణించకుండా నివారించడానికి ఆమిల్లులు తిరిగి పనిచేయడానికి సహాయం చేసే నిమిత్తం తృతీయ ప్రణాళికలో నిధుల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కేంద్ర ఉద్యోగ వ్యవహారాల సంఘం సిఫార్సుచేసింది. ఆసంఘం కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతను యిక్కడ సమావేశమైంది.

గ్రామప్రాంతాలలో ఉపాధి సౌకర్యాలను విస్తరింపచేయాలనీ అక్కడి అంగబలాన్ని పూర్తిగా వినియోగించుకోవాలనీ, ఉపాధి సౌకర్యాల సమస్యకు సంబంధించిన వివిధ పథకాలను, వెంటనే పరిశీలించాలనీ ఆ ఫలితాలు అదనపు ఉద్యోగాలకల్పన పథకాలను రూపొందించడానికి తోడ్పడతాయని రాష్ట్రాలు తమతమ ప్రాంతాలలోని ఆ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి తోడ్పడాలనికూడా ఆసంఘం సిఫార్సుచేసింది.

జవుళి పరిశ్రమలోని స్త్రీ కార్మికులనుగురించి పరిశీలించి అది మహిళల ఉపాధికల్పన కార్యక్రమంలో భాగమని భావించి అందుకు సంబంధించిన సిద్ధంగావున్న సమాచారాన్ని పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని నెలకొల్పడానికి ఈ సంఘంనిర్ణయించింది.

బైరూట్‌లో భారత వర్తక కేంద్రం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న సరుకులనుగురించి పశ్చిమఆసియాలోని వ్యాపారస్తులు తెలుసుకునేందుకు వీలుగా లెబనానులో బైరూటువద్ద త్వరలోనే ఒక భారత వర్తకకేంద్రం నెలకొల్పనున్నారు.

కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంక్రింద నెలకొల్పబడే యీ కేంద్రం భారతదేశపు సరుకులకు ప్రచారం యివ్వడమేగాకుండా ఆ ప్రాంతంలోని వ్యాపారస్తులను భారత ఎగుమతి వ్యాపారస్తులను పరిచయం చేయడంద్వారా వ్యాపారాభివృద్ధికి దోహదం చేస్తుంది.

తాము ఉత్పత్తిచేసే సరుకులను ప్రదర్శించేందుకు యీకేంద్రాన్ని వినియోగించుకోదలచిన ఎగుమతివ్యాపారులు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ అనుమతి బడసిన ఏజంట్లకు ఆసరుకులనుపంపవచ్చును. వాటిని ఆ కేంద్రంలో కొంతకాలంపాటు ప్రదర్శించి అనంతరంఆసరుకులను యజమానులకు తిరిగి పంపివేస్తారు, లేదా వారుకోరిన పక్షంలో ఆసరుకులను అక్కడే విక్రయిస్తారు.

ఈ సంవత్సరం డిసెంబరులో యీ కేంద్రంలో ప్రదర్శన ప్రారంభమవుతుంది. ఇంజనీరింగు సామగ్రులూ, ఇనుపసామానూ, మాపకాలూ,కొలత పరికరాలు, శాస్త్ర పరికరాలు, పాఠశాలలలోనూ, కళాశాలలలోను,విశ్వవిద్యాలయాలలోనూ వాడే తేజోరేఖ పరికరాలూ, శస్త్రచికిత్సా పరికరాలూ, ఆసుపత్రి సామగ్రి, మందులు అన్ని రకాలవస్త్రాలూ మొదలైనవాటిని ఆ కేంద్రంలో ప్రదర్శిస్తారు.

పారిశుద్ధ్య ఉద్యమ నిర్వాహకుల పని తగ్గింపు

బెంగ్లూర్, అక్టో 2

జాతీయ పారిశుద్ధ్యదినమయినరేపు ఇక్కడ భారీ వర్షం కురిసి వీధులనన్నీ శుభ్రంగా కడిగివేసి ఈ ఉద్యమనిర్వాహకులకు పనిని తగ్గించివేసింది.

కేరళ గవర్నర్ ఆంతరంగికకార్యదర్శి

శ్రీ ఎ. కామేశ్వరరావు గారు (సెలవుపై హైద్రాబాదు వచ్చేసియుండిరి) వ్రాయుచున్నారు. కంటి పరీక్షా నిపుణులు డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్‌గారు హైద్రాబాదీయులకు చిరపరిచితులే. ఇటీవలకన వీరి నైపుణ్యము పనితనము వీరి ఖ్యాతికి కారణము. వారు కంటిపరీక్షా నిపుణుల కుటుంబము నుండి వచ్చినారు. ఈ నిపుణతలో తన వంశపు మూడవ పురుషుడు మూడు తరాలనుండి వీరి వృత్తి దీనిపైననే నడచుచున్నది నాకు డాక్టర్ లుఖ్మాన్ గారితో కలియుట తటస్థించినది. నా మేన కోడలి కండ్ల పరీక్ష చేసిరి మరియు నా కుటుంబ సభ్యులకును కంటి అద్దములు చేసియిచ్చిరి. విశ్వసింపదగిన మన్నికగలిగి లాభదాయకమైన వీరి సేవ వాస్తవముగా ఎన్నదగినది. వీరి విజయాన్ని కాంక్షిస్తున్నాను.

సం॥ ఎ. కామేశ్వరరావు,
హైద్రాబాదు క్యాంపు.
ది. 25-2-37.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 4
మంగళవారం

కార్తీక సం॥ ఆశ్వయుజ బ॥ పూర్ణిమ రా 8-46 ఉ ఘా రా 12-46 ఉ వ 10-46 మొ: 12-19 వరకు శాలివాహన శకము: 12-7-1882 1960 అక్టోబరు 4 మంగళవారము

"అనద సంబును జెడి దస్సందనమును లేకుండ బరంగి దరి యొత్తెడు నేబుసుబోలె నొత్తవలయు సు, మ సు జేంద్రుం డు మార్తు రం గ్రమంబున నధిపా.

– భారతము (శాంతి)

కమ్యూనిస్టు నాయకుల విపరీత వైఖరి

భారతదేశము మీద చైనా గావించిన దురాక్రమణలను గూర్చి కమ్యూనిస్టు పార్టీ నాయకులు అవలంబించుచున్న వైఖరి జాతికి ద్రోహకరముగా నున్నది.స్పష్టముగాదురాక్రమణ అందరికినికనుపించుచున్నప్పటికిని భారత కమ్యూనిస్టులకు మాత్రము ఆదురాక్రమణ కనుపించుట లేదు. వారు గొంతెత్తి దానిని ప్రతిఘటించలేక పోవుచున్నారు. అంతర్జాతీయ సమస్యలను గూర్చి శాసనసభలలో సుదీర్ఘమైన ఉపన్యాసాల గావించుచు యే మాత్రము అవకాశము దొరికి నప్పటికిని భారతప్రభుత్వ విధానాల మీద దుమ్మెత్తి పోయు ప్రసంగాలలో సింహనాదాలను జేయుచు కమ్యూనిస్టులు చైనాదురాక్రమణను ఖండించుచు పల్లెత్తి యొక మాటయైనను చెప్పక పోవుట వారి మనస్తత్వమునకు మంచి ప్రతిబింబముగా నున్నది. లోకసభలోను, రాజ్యసభలోను కమ్యూనిస్టు నాయకులు గావించిన ప్రసంగాలలో చైనా సమస్యనుగూర్చి ప్రస్తావించకపోవుట గమనించదగిన సత్యము. మాతృదేశమైన భారతదేశము మీద కన్న చైనామీద కమ్యూనిస్టులకు భక్తి యెక్కువయని వారి వైఖరి స్పష్టీకరించుచున్నది. ఈవిధమైన దేశద్రోహకర విధానమును అవలంబించుచున్న కమ్యూనిస్టునాయకులను గూర్చి భారతీయులుమిక్కిలిజాగ్రత్తగా ఉండవలసిన ఆవశ్యకత స్పష్టముగా కనుపించుచున్నది.

సకాలములో దేశద్రోహకర విధానాలు అవలంబించుట కమ్యూనిస్టులకు క్రొత్త యేమియును కాదు; భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో యిటువంటి ఘట్టాలు చూపించవచ్చును. కమ్యూనిస్టు పార్టీ యొక్క చైనా విధానము వారి సత్యస్వరూపమును చక్కగా కనుపింపజేయుచున్నది. కమ్యూనిస్టు నాయకులలో పి.సి. జోషిగారు ప్రథమశ్రేణికి చెందిన మహాశయులు – వారు చాలకాలము భారత కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా గూడ పని చేసియున్నారు. ఈయన యీ మధ్య కమ్యూనిస్టుపార్టీ పక్షాన ప్రకటితమగుచున్న "న్యూయేజ్" పత్రికలో ఒక వ్యాసము వ్రాయుచు భారత సరిహద్దులమీద చైనా గావించిన దురాక్రమణను గూర్చి జరుగుచున్న ప్రసంగాలపైన వ్యాఖ్యానించుచు వానిని యెన్నికలలో గెలుచుటకు కాంగ్రెస్ పక్షముగా వించుచున్న ఆర్భాటమని వర్ణించి యున్నారు. ఇంతకన్న అసత్యము మరొకటి యుండజాలదు. పి.సి. జోషిగారు గావించిన యీవ్యాఖ్యానము కమ్యూనిస్టు పార్టీ ఆలోచనా విధానమునకు మంచి తార్కాణముగా నున్నది. చైనా నిజముగాతలచుకొన్నచో ఒక సంవత్సరముక్రిందనే భారతదేశములోనికి సులభముగా చొచ్చుకొని వచ్చి యుండెడిదని పి.సి. జోషి గారు ఉద్ఘాటించియున్నారు. ఈ విధముగా యీ పత్రికలో ప్రకటితమైన పి.సి. జోషిగారి వ్యాసము చైనా దురాక్రమణను కమ్యూనిస్టుపార్టీ బలపరచుచున్నట్లు స్పష్టముగా తెలియజేయుచున్నది. భారతదేశములోచైనా సైన్యాల ప్రవేశమును ఆహ్వానించుటకు పి.సి.జోషిగారు మరియు వారి అనుయాయులు సర్వదా సంసిద్ధులని యీ వ్యాసము ఋజువు చేయుచున్నది. కమ్యూనిస్టుల దేశద్రోహకర విధానానికి యీ వ్యాసము మంచి ఉదాహరణముగా నున్నది. ఇటువంటి వ్యాసాల వలన, ప్రసంగాలవలన, ప్రచారము వలన దేశములో రకరకాలైన భావాలు వ్యాపించు ప్రమాదము కలదు. అందుచేత యీ ప్రచారమును అరికట్టుటకు గట్టి చర్యలను తీసికొనుట అనివార్యమగుచున్నది. భారత ప్రభుత్వము యీ విషయమై సావధానముగా నుండవలసిన ఆవశ్యకత కలదు.

శ్రీ డాంగే ప్రభృతులైన మహారాష్ట్ర కమ్యూనిస్టునాయకులు కమ్యూనిస్టుపార్టీ అనుసరించుచున్న జాతిద్రోహకరమైన విధానమును గూర్చి హెచ్చరించినారు. కాని రోగికి పథ్యము రుచించనట్లుగా, కమ్యూనిస్టు పార్టీకి యీ హెచ్చరిక రుచించలేదు. కమ్యూనిస్టుల ధోరణి యెట్లున్నప్పటికిని, భారత ప్రభుత్వము దేశభద్రతను, సమైక్యతను దృష్టిలో ఉంచుకొని జాతిద్రోహకరమైన విచ్ఛిన్నకర శక్తుల వలన కలుగగల ప్రమాదమును సకాలములో గుర్తించి దానిని నివారించుటకు తగు చర్యలుతీసికొనవలసియుండును. పి.సి. జోషిగారి వ్యాసము యీ ఆవశ్యకతను మరొక పర్యాయము ఉద్ఘాటించుచున్నది. దేశభద్రతకు, ఐక్యతకు భంగము కలిగించు ప్రచారమును, చర్యలను యెంత మాత్రము సహించుటకు వీలులేదు.

కరీంనగర్ జిల్లాలో సహాయతాచర్యలకు రు. 25 లక్షలు

కరీంనగరం, అక్టోబర్ 3

కరీంనగర్ ఇంకా ఇతర జిల్లాలకు శాశ్వత సహాయకారిగా వుండే పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పూనుకోవాలని జిల్లాపరిషత్తువారు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతన జరిగిన ఈప్రత్యేక సమావేశము జిల్లాలోని క్షామ పరిస్థితిని పరిశీలించి తన్నివారణకు ఈదిగువ సూచనలను చేసినది. సహాయతా కార్యక్రమాలకుగాను రు. 25 లక్షలు మంజూరు చేయుట, జిల్లాలో 200 జౌకదుకాణాలను తెరుచుట, అవసరమైనప్పుడు విడుదల చేయుటకు వీలుగా 200 టన్నుల ఆహారాన్ని అదనముగా వుంచుట, వచ్చే వర్షాకాలపు పంటవరకు తకావీలి, శిస్తువసూలును నిలిపివేసి 1960-61 సంవత్సరానికి సర్‌చార్జు, అమ్మకము పన్నుతోసహా భూమి శిస్తును రద్దుపరుచుట మొదలగునవి.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సికింద్రాబాద్‌లో 30 వ తేదీన "ఆంధ్ర భూమి" అను తెనుగు దినపత్రికకు ప్రారంభోత్సవం జరిపారు.

కృశ్చేవ్‌తో చర్చలకు ఐక్ సంసిద్ధత

అయితే శాంతియుత సమాలోచనలకు రష్యా సుముఖత చూపాలని షరతు

వాషింగ్టన్, అక్టోబర్ 3

రష్యా శాంతియుత సంప్రదింపుల మార్గానికి దిగుతుందని ప్రాతిపదిక సమాలోచనల ద్వారా నిర్ణయమైతే తాను రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్‌ను కలువడానికి సిద్ధమేనని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న రాత్రి అన్నాడు.

ఐదు ఇంటర్ రాజ్యాల ప్రతిపాదనలనుగురించి ఐసెన్‌హోవర్ ఒక లేఖ వ్రాస్తూ తీవ్రత సడలింపునకు రష్యా ప్రతినిధులు సిద్ధపడేట్లయితే మాట్లాడడానికి అమెరికా స్టేట్ సెక్రెటరీ క్రిస్టియన్ హెర్టర్ ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపాడు. తాను జనరల్ అసెంబ్లీలో కావించిన 22వ తేదినాటి ప్రసంగాన్ని కూడా ఐక్ పేర్కొని తాము నిరాయుధీకరణ విషయంలో రష్యాతో చర్చలకు సిద్ధమేనని వ్రాశాడు.

ప్రపంచ సమస్యలన్నీ అమెరికా-రష్యాలమధ్య విభేదాలవల్లనే ఏర్పడినవికావనీ అందువల్ల కేవలంయిరువురి మధ్య తేల్చుకోవలసినవి కావనికూడా ఐసెన్‌హోవర్ వ్రాశాడు.

జనరల్ అసెంబ్లీకి మళ్ళీ ఐసెన్‌హోవర్?

రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ కావించిన తీవ్ర విమర్శల దృష్ట్యా వచ్చే వారంలోగాని యీ వారంలోనే గాని ఐసెన్‌హోవర్ మళ్ళీ సర్వ ప్రతినిధిసభలో ప్రసంగించగలడని తెలుస్తున్నది. తాను తిరిగి అసెంబ్లీలో ప్రసంగించే విషయంకూడా ఐసెన్‌హోవర్ బ్రిటిష్ ప్రధానితోను ఆస్ట్రేలియా ప్రధానితోను వాషింగ్టన్‌లో చర్చించాడట.

హామర్షెల్డు-నాసర్ చర్చలు

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్‌తో సమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్షెల్డు నిన్న విందు గుడిచారు. వీరిరువురూ రెండు గంటలసేపు చర్చలు జరిపారు. సమితి సమావేశాలు ప్రారంభమైనప్పటినుండి హామర్షెల్డు ఒకదేశం అధిపతిని కలిసి మాట్లాడడం ఇదేప్రథమం

సమాజాభివృద్ధి కార్యక్రమ పథకం

8 యేళ్ళ కృషి పూర్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

నిన్నటితో మనదేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమ పథకం ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తిఅయింది. 1993 తో యీపథకం దేశమంతకూ విస్తరిస్తుంది ఇప్పుడు 380000 గ్రామాలు (19.2 కోట్ల జనాభా) అంటే 65 శాతం గ్రామ జనాభా గల ప్రాంతానికి యీ పథకం వర్తిస్తున్నది. ఈ పథకం క్రింద మొదటినుండీ ప్రభుత్వం 173 25కోట్లు వెచ్చించగా ప్రజల విరాళంగా 87 కోట్లపైచిలుకు లభించింది, ఏప్రిల్ 1 నాటికి యీ పథకం క్రింద 156000 వయోజన విద్యా కేంద్రాలు, 72 వేల గ్రంథాలయాలు ఏర్పాటయ్యాయి; 10900 మైళ్ళ కచ్చారోడ్లు నిర్మింపబడి 136 వేల మైళ్ళ కచ్చారోడ్లు బాగుపరచబడ్డాయి.

కావేరినదిపై బ్రిడ్జి

కోయంబత్తూర్, అక్టో 3

కావేరినదిపై రు. 13లక్షలఖర్చుతో నిర్మింపబడిన బ్రిడ్జికి కేంద్ర రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రి సుబ్బరాయన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ బ్రిడ్జి ఈరోడ్ పట్టణాన్ని ఇతర వాణిజ్య కేంద్రాలతో కలుపుతుంది.

దసరా పండుగ ప్రధానోద్దేశం

గవర్నర్ సందేశము

హైద్రాబాద్, అక్టో 3

జాన్యా చారాల పాటింపుకంటె అంతఃకరణ ప్రేరణానుష్ఠానమే దసరా పండుగ ప్రధానోద్దేశమని గవర్నర్ శ్రీ భీమసేనసచ్చార్, మొన్న కేశవ మెమోరియల్ హైస్కూల్ మైదానంలో ఆర్యసమాజ్ వారు ఏర్పరచిన దసరా సభలో ప్రసంగిస్తూ అన్నారు,

ఈ సభకు శ్రీ వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షత వహించారు.

ఈ దసరా సందర్భంలో నూతన దృక్పథాన్ని అలవరచుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సత్యము, న్యాయము, సాహసము, శ్రద్ధవంటి దివ్యాదర్శాలకు చిహ్నమైన దసరా యొక్క ముఖ్యాశయాన్ని ప్రజలు పాటించాలని గవర్నర్ ఉద్బోధించారు.

త్యాగము, అభివృద్ధిలో ఇతర దేశాలకంటె మన దేశం యెందుకు వెనుకబడివుందో ప్రజలు ఆలోచించాలని కోరారు.

సదాశయాలు కలిగి త్యాగదీక్షతో జాతి సముద్ధరణకు పాటుపడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతులు శాంతిదేవి, సుశీలా బాయి గవర్నర్‌కు స్వాగతంచెప్పారు. పండిత నరేంద్రజీ ధన్యవాదాలర్పించారు.

న్యూయార్క్‌లో కమ్యూనిస్టువ్యతిరేక ప్రదర్శనలు

న్యూయార్క్, అక్టో 3

నిన్న యిక్కడ కమ్యూనిస్టు వ్యతిరేకప్రదర్శకులు హంగరీ ప్రతినిధివర్గం హెడ్ క్వార్టర్స్, యుగోస్లేవ్ ప్రెసిడెంట్ నివాసగృహంవద్ద నినాదాలు చేశారు. సుమారు 100,000 మంది పోలండ్‌కు చెంది అమెరికాలో స్థిరపడిన ప్రజలు యీప్రదర్శనలలో పాల్గొన్నారు.

బాంబు పేలుడుకు 7గురికి గాయాలు

న్యూయార్క్ మధ్యలోని టైమ్స్ స్క్వేర్‌లో బాంబుపేలి ఏడుగురు గాయపడినారు. ఇంకా పేలుళ్ళు జరగవచ్చునని భయపడి పోలీసులు ఆ ప్రాంతంలో ఎవ్వరూలేకుండాచేశారు.

ఆబాంబును జార్జికొహాన్ విగ్రహం వద్దగల తుప్పలలో ఎవరో పెట్టిడంచారని ఆతరువాత పోలీసులు ప్రకటించారు.

అంతకుముందు హంగరీ కమ్యూనిస్టు నాయకుడు కాదర్ వచ్చేముందు సెంట్రల్ పార్కులోని ఒక చెత్తకాగితాల బుట్టలో ఒక చేతిబాంబును పోలీసులు చూశారు.

ఐక్యఫ్రంట్ రద్దయినట్లే నని తాననలేదట

శ్రీ పి. వి. జి. రాజుప్రకటన

హైద్రాబాద్, అక్టో 3

ఆగస్టు 28 వ తేదీ రాత్రి (ప్రదేశ్ ఎన్నికలకమిటీ ఎన్నికలు జరిగినరోజు) నుండి యిక ఐక్యఫ్రంట్ అనేది లేదని లోగడ తాననట్లు పత్రికలలో పడిన వార్తలు సరికాదంటూ ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి రాజు నేడొకప్రకటన జారీ చేశారు.

ఎన్నికల కమిటీలో ఐక్యఫ్రంట్ వర్గం, అధికారవర్గం అంటూ ఉండరాదనీ, మొత్తం ఎన్నికల కమిటీ కాంగ్రెసుపార్టీకి ప్రాతినిధ్యంవహించాలనీ తాను చెప్పినట్లు మాత్రం శ్రీ పి. వి. జి. రాజు తన ప్రకటనలో అంగీకరించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విషయాన్ని అధిష్ఠానవర్గం నిర్ణయించాలన్నారు. కాంగ్రెసు వాదులంతా ఐక్యంగా కలసి పనిచేసే వాతావరణం నెలకొనాలని కూడ తానన్నట్లు శ్రీ రాజు అన్నారు.

కేంద్రసిబ్బందిసమ్మె సందర్భంగా 61 కేసులు

ఉపసంహరించుకోడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 3

ఆమధ్యజరిగిన కేంద్రసిబ్బందిసమ్మె సందర్భంగా కేసులు పెట్టబడిన 61 మందిపై కేసుల్ని ఉపసంహరించుకోడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర సిబ్బంది కాన్ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేటి ఉదయం కేంద్ర సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ 61 మందిలో 10 మంది తనవంటి ఉద్యోగితరులన్నారు. విజయవాడ తదితర కేంద్రాలలోని దక్షిణ రైల్వే ఉద్యోగులు దాదాపు అందరూ తిరిగి చేర్చుకోబడినారని ఆయనన్నారు.

గండిపేట గ్రామానికి వైద్యవిద్యార్థుల సేవ

హైద్రాబాద్, అక్టో 3

గాంధీ వైద్యకళాశాల విద్యార్థులు అధ్యాపకులు ప్రొఫెసర్ జి. సి. ఎస్. నాయుడు డా॥ ప్రకాశరావు నాయకత్వంలో గండిపేట గ్రామానికి వెళ్లి అక్కడి సర్‌పంచ్ మరియు నార్సింగి వైద్యాధికారి డా॥ జి. యాదగిరి సహాయంతో యిండ్లను పరిశుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికికాల్వలు, గుంటలుత్రవ్వబడినవి. గ్రామ పాఠశాలలోని బాలురకు వైద్య పరీక్ష జరపబడింది.

కాశ్మీర్ లో పి. ఎస్. పి. గుర్తింపు ఉపసంహరణ

ఎన్నికలకమీషన్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 3

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో 1957 జనరల్ ఎన్నికలలో ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థులకు 2.1 శాతం ఓట్లు వచ్చినందున ఆరాష్ట్రంలో ప్రజాసోషలిస్టు పార్టీ గుర్తింపును ఉపసంహరించుకొన్నట్లు ఎన్నికలకమీషన్ ప్రకటించినది. ఆ రాష్ట్రంలో నేషనల్ కాన్ఫరెన్సు, ప్రజా పరిషత్, హరిజన మండల్‌ల గుర్తింపును ఎన్నికల కమీషన్ కొనసాగిస్తుంది. ఆ పార్టీలకు వరసగా 56.8,25.8.6 2 శాతం ఓట్లు వచ్చినవి.

ఒకపార్టీని గుర్తించాలంటే జనరల్ ఎన్నికలలో పోటైన ఓట్లలో అధమం 3 శాతం వచ్చి ఉండాలి.

నెహ్రూతో మాక్మిలన్ చర్చలు

న్యూయార్క్, అక్టో 3

భారత ప్రధాని శ్రీ నెహ్రూ గత రాత్రి తన హోటల్ గదిలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో కలిసి 34 నిముషాలపాటు చర్చలు జరిపారు. నెహ్రూ చర్చల అనంతరం మాక్మిలన్‌ను కారువరకూ వచ్చి సాగనంపారు.

వారుజనరల్ అసెంబ్లీని ఎదుర్కొంటున్నసమస్యల్ని చర్చించారనిభావించబడుతున్నది.

కేరళ భూసంస్కరణల బిల్లుపైవిమర్శ

త్రివేంద్రం, అక్టో 3

కేరళ శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ రాఘవ మీనన్ నేడు ప్రసంగిస్తూ ప్రస్తుత భూసంస్కరణల బిల్లుఆలోచనారహితంగాఉందన్నారు.

ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ పి. నారాయణ తంపి యీబిల్లు లోపభూయిష్ఠమైనదన్నారు.

మూడోరోజు చర్చలో శ్రీ టి. ఏ. థామస్ (కాం) సూచనపై చర్చను ముగించడానికి సభ అంగీకరించినది. రెవిన్యూమంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్ రేపు చర్చకు జవాబిస్తారు.

యాఖుత్‌పురా నేషనల్ హాట్స్ యూనియన్ - చంద్రనగరు కాలనీ పంచు కమిటీ జవాబు

హైద్రాబాదు 3 అక్టో

యాఖుత్‌పురా నేషనల్ హాట్స్ యూనియన్ అనే శీర్షిక క్రింద 29-9-60 నాడు పత్రికలో ప్రచురించబడిన వార్తల విషయంలో ప్రకటనదార్లకు, చంద్రనగర్ కాలనీ పంచు కమిటీ యీ క్రింది ప్రకటన చేయుచున్నది.

యాఖుత్‌పురా రైల్వేస్టేషన్ సమీపంలో ముఘల్‌నగర్ అనే 600 గుడిసెలున్నట్లు, ఆ గుడిసెలు 10 ఎకరముల 3 గుంటల విస్తీర్ణంలో వేయబడినట్లు, యీ స్థలం కొంత శ్రీ సుర్వార్ అంగ్ గారిదని, మరికొంత మునిసిపాలిటీదనియుప్రకటించబడివుంది. యాఖుత్‌పురా స్టేషన్ సమీపంలో వేయబడిన గుడిసెలకు చంద్రనగర్ అనే పేరుగాని, ముఘల్‌నగర్ గాదనియు, యీ స్థలానికి మునిసిపాలిటీకి ఎట్టి సంబంధములేదనియు యీ స్థలం విస్తీర్ణం 10 ఎ. 3 గుం. గాదనియు అధికార పూర్వకంగా తెలియజేయుచున్నది.

ఆరంభం నుండి యీ గుడిసెలను పొందుపరుచుటలోను శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి)ని జనవరి 25 నాడు ఆహ్వానించుటలోను, శ్రీ కొండా లక్ష్మణ్‌ను ఆహ్వానించి మంచినీటి సదుపాయాన్ని యేర్పాటు చేయుటలోను ఎవరు ఎంత బాధ్యత వహించినదీ, గుడిసెల్లో నివసించే, ప్రజలు మాత్రమే నిర్ణయం చేయాలి. గడచిన 9 మాసాలు ప్రజలకై అహర్నిశలుశ్రమచేసి, ప్రభుత్వంతో ఇతర అధికారులతో సంప్రదింపులు జరిపి, యీ కాలనీ పురోభివృద్ధికై పాటుపడినదెవరో! యిచ్చటి ప్రజలే సాక్షులుగా వుండాలి.

అట్లుగాక మొన్నటి మునిసిపల్ ఎన్నికలైన తర్వాత ఎం.సి.హోదాను పొంది. మేయరును ఆహ్వానించిన ఆహ్వానం 31-8-60 నాడు తలక్రిందులైన విషయం శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ (మేయర్ ఆఫ్ హైద్రాబాదు)కు చక్కగా తెలిసినవిషయమే. నాటి మీటింగ్ సమావేశకర్తలలో ప్రముఖులు శ్రీ ఈశ్వరయ్య (ఎం.సి), శ్రీ బి. కిషన్‌యాదవ్, (సెంట్రల్ ప్రెస్ ఉద్యోగి), శ్రీ శంకర్‌రావు, శ్రీ బి. పాపయ్య (పెట్టు బుక్ ప్రింటింగ్ ప్రెస్ మింటు ఉద్యోగి), శ్రీ పరమానందం గార్లు హాట్స్ యూనియన్ మీపతో యీ మీటింగ్ యేర్పాటుచేసినారనియు మేయర్ అర్థంచేసికొన్నారు. ఈ విషయంలో శ్రీ జి. వెంకటస్వామి (ఎం.ఎల్.ఏ.) చేయూత నిచ్చుటయు చింతింపదగినది.

అంతేగాకుండా శ్రీ కె. చంద్రయ్య అనేవ్యక్తి యిచ్చట గుడిసెలను కొన్నింటిని ఖాళీచేయించి, వారిస్థానే కొందరిని స్థిరీకరించినట్లు గూడా ప్రకటనచేసి వున్నారు. ఆరంభం నుండి చంద్రనగర్ కాలనీని అభివృద్ధి చేయుటలోను, నానా జాతులతో, జాతిమతవర్గ రహితమైన ఒక క్రొత్త రకపు కాలనీని నిర్మాణం చేయాలని, ప్రతిఒక్కరికి తనశక్తికొలది సహాయం చేసినవ్యక్తిని,కొందరినిబొమ్మని,కొందరినిరమ్మనిచెప్పేఅవకాశంచంద్రయ్యగారికిలేదనియు పత్రికలో చేయబడ్డ ప్రకటన ప్రత్యేకంగా వ్యక్తిగత వైషమ్యాలతోకూడినదై యున్నదని బోధపడుతోంది. చందా వసూళ్లు మా కాలనీ అభివృద్ధికొరకే, మేమే చేసినాం. దీనికి చంద్రయ్యగారికి సంబంధము లేదు.

ఈ కాలనీ నిర్మాణంలో శ్రీ చంద్రయ్యగారికి ఎంత బాధ్యత వుందెనో, శ్రీ ఈశ్వరయ్యగారికి ఎంత బాధ్యత వుందెనో ప్రజలే నిర్ణయం చెయ్యాలి. కనుక ప్రభుత్వ పరంగా ఒక కమిటీ నియామకంచేసి విచారణ చెయ్యాలని విజ్ఞప్తి.

యాదవులకు విజ్ఞప్తి

అయ్యా!

భారతదేశ చరిత్రలో యాదవుల చరిత్ర స్వర్ణాక్షరములతో లిఖింపబడియున్నది. ఈ 20వ శతాబ్దిలో వెనుకబడిన జాతీయులెందరో అభివృద్ధిచెందుచుండ, యాదవుల స్థితి అగమ్యగోచరంగా అధోగతి పాలగుచున్నదని 1928లో గమనించి యాదవ మహాజన సమాజము స్థాపించి కార్యకర్తలసమావేశములు సర్వసాధారణ సభలు ఈనాటివరకు జరుపుచు, 36 సంవత్సరములనుండి ప్రచారము గావించుచు అభివృద్ధికి తగు ప్రయత్నములు చేసినను, పరిపూర్ణముగా ఫలవంతము గానందుకు ఆనాటి ప్రభుత్వ పరిపాలకులనుండి తగునహాయసహకారములు దొరకకపోవుటయే గాక, కార్యదీక్షాపరులైన కార్యకర్తల కొరతగూడ యిందుకు ముఖ్యకారణం ఇట్టిదుర్భర స్థితినుండి బయటపడుటకు భారత దేశములో ముఖ్యముగా సమాజము తెలంగాణ ప్రాంతమునందు నలుమూలలనున్న యాదవ సోదరులకు సమాజో ద్దేశములను కార్యక్రమములను పంపుచు సమావేశములుజరిపి జాగృతి కల్గించవైనది. ఇతర వెనుకబడిన జాతీయులు మన రాష్ట్రమందు ప్రజాపరిపాలన నెలకొల్పిననాటినుండి, పలు విధముల సహాయ సహకారములు పొందుచుండ, ఎన్నో శతాబ్దముల నుండి ఆర్థికంగా, సాంఘికంగా చాలా వెనుకబడియున్న కొన్ని వేల యాదవ కుటుంబాల ముఖ్య జీవనోపాధిగానున్న పశు సంపదభివృద్ధికైన, పశుగ్రాసమును గూర్చియయిన తురకపాల వ్యాపారమందైన, ఏమాత్రము ప్రభుత్వ సహాయ సహకారములు దొరకడంలేదు. చివరకు బాల బాలికలకు విద్యాభివృద్ధి కల్గించుటయందైన చెప్పుకోతగిన సహాయము దొరకడం లేదనంటే అతిశయోక్తికాదు. అంతా సంఘటితంగాలేని లోపము వలన కష్టనష్టములు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తెచ్చుచున్నను తగు ఆదరణ సహకారము పొందుట కష్టతరమైనది. ఐక్య భావము లేనందున తెలంగాణ ప్రాంతమంతట 18 లక్షల జనసంఖ్య వుండినప్పటికిని పురపాలక సంఘములందుగాని, పంచాయతీ సమితులందుగాని తగు ప్రాతినిధ్యం పొందలేకపోవడం బహు శోచనీయము.

వీటన్నిటినుండి విముక్తి కాగలందులకు ముఖ్యంగా అతిశ్రద్ధతో మనము చేయవలసినవి: (1) భవననిర్మాణము చేసి భవనమునకు వచ్చు ఆదాయమును సమాజాభివృద్ధికి వినియోగించుట, (2) ప్రాథమిక ఉన్నత విద్యాభివృద్ధి, (3) సాంఘికమార్పులు. (4) ఆర్థికాభివృద్ధి, (5) రాజకీయ ఐక్యతం, (6) అన్ని తెగల యాదవులలో సంఘీభావము కుదుర్చుట. (7) విద్యార్థుల వసతి గృహ నిర్మాణము, (8) వారివారి వృత్తులనుబట్టి సహకార సంఘంద్వారా వ్యాప

బలూబా, లులూవా తెగల మధ్య సమరంలో కనీసం 3వేల మంది హతం

కిలియోపాల్డువిలి, అక్టోబర్ 3

గతమాసములో కసై రాష్ట్రమందు బలూబా, లులూవా తెగల మధ్య జరిగిన యుద్ధములో కనీసము 3వేల మందైనా చనిపోయి ఉంటారని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సేకరించిన అధికార పూర్వకమైన సమాచారముద్వారా తెలిసింది.

కటాంగా రాష్ట్రాన్ని స్వతంత్ర రాష్ట్రముగా మోసేపాంబే ప్రకటించిన పిమ్మట బలూబా నాయకుడు ఆల్బర్టు కలోంజి కసై రాష్ట్రాన్ని స్వతంత్ర రాష్ట్రముగా ప్రకటించాడు. అయితే కేంద్ర ప్రభుత్వానికి విధేయముగా ఉన్న లులూవా తెగవారు ఎదురు తిరిగారు.

బలూబా తెగవారు ఐరోపీయుల నాయకత్వాన లులూవా తెగవారి నివసించే గ్రామాలపైకి దాడికి వచ్చారు. లులూవా తెగవారు ఆత్మరక్షణకై యుద్ధముచేశారు. వీరు విల్లంబులతో పోరాడగా బలూబా తెగవారు నవీనాయుధాలతో పోరాడారు.

ఒక్కచోటనే 450 శవాలు లభించాయి. అనేక ప్రదేశాల్లో ఇలాగే శవాలు దిక్కులేకుండా పడి ఉంటే పశువుల బాహారమై కుళ్ళిపోయి ఒక ఆరోగ్య సమస్య తయారవుతున్నదట కూడా.

కేంద్రదనిబ్బంది సమ్మెపై యిప్పుడు తీర్మానం

రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యవర్గంచే

హైద్రాబాద్ అక్టో 3

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీకార్యవర్గం యిక్కడ సమావేశమై కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విప్లవాత్మకమైన చర్య అంటూ ఒక తీర్మానంలో పేర్కొన్నది.

కాంగ్రెసుప్రభుత్వంధరలసమస్యను పరిష్కరించలేకపోయిందనీ, సరకుల ధర రోజురోజుకూ పెరిగిపోతున్నదనీ కార్యవర్గం పేర్కొన్నది.

హౌరా-బొంబాయిల మధ్య జనతాసర్వీసు

బొంబాయి, అక్టో 3

జబల్‌పూర్, అలహాబాద్, పాట్నాల మీదుగా బొంబాయి హౌరాల మధ్య వారానికి రెండు సార్లు ప్రయాణించే జనతా ఎక్స్‌ప్రెస్‌కు మొన్న ప్రారంభోత్సవం జరిగింది. ఈకొత్తసర్వీసు పాట్నా (బిహార్)ను బొంబాయితో నేరుగా కలుపుతుంది.

3 రోజుల గొప్ప వేలం అమ్మకము

కీ॥ శే॥ నవాబ్ సాలార్‌జంగ్ బహద్దుర్‌చే సేకరింపబడిన అపురూపమైన వస్తువులను

దివాన్‌దేవిడి, సిటీప్యాలెస్ వద్ద 1960 వ సం॥ అక్టోబరు 8, 9 మరియు 10 తేదీలు శని, ఆది, సోమవారములలో వేలం చేయబడును.

అపూర్వమైన ఆన్‌లెర్లు, ఫ్రెంచి కట్‌గ్లాస్ చాందిలియర్లు, వెండి వస్తువులు, ఫ్రెంచి మరియు ఇస్తాంబుల్ వాసెస్, ఇంగ్లీషు కాగితపు, కట్లరీ, గ్లాస్‌వేర్, కట్‌గ్లాస్ లిక్కర్ సెట్లు, క్యూరియోలు, ఇంగ్లీషు అండ్ ఫ్రెంచి ఫర్నిచర్ మరియు విలువగల వస్తువులు గలవు.

తన ఖీ: అమ్మకమునకు రెండురోజులు ముందు వివరములకు సంప్రదించండి:

జె. మూసా అండ్ సన్స్

పాప్యులర్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్, హైద్రాబాద్ - ఆం.ప్ర.

కార్యాలయపు ఫోన్: 5111. నివాసపు ఫోన్: 4849.



1-10-1960 తేదీన కస్టమ్స్ మరియు సెంట్రల్ ఎక్సయిజ్‌లలో మెట్రిక్ పద్ధతి దూనికలు, కొలతలు అమలులో గలవు.

కాగా ఆనాటినుంచి సుంకాల రేట్లు మెట్రిక్ యూనిట్లను బట్టియే నిర్ణయించబడగలవు.

ఇప్పుడు అమలులోగల రేట్లు ఆచరణసాధ్యమైనంత సాన్నిహిత్యంగా మెట్రిక్ యూనిట్లలోనికి మార్చబడగలవు.

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి — ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది DA 60/390

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

బుధవారం అక్టోబర్ 5

ఉ. 6-30 సుప్రభాత్ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మృదుధాని, 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ భూపాలి, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి కేంద్రం), 1-00 మహిళా సమాజం, 1-30 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్ పద్ధసారంగ్ 1-50 తె-వా, 2-00 వార్తాసంగీత్, 2-10 ఉ.వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నతపాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ ప్రాచీన హిందీలో ప్రేమసాహిత్యము ప్రసంగము, 7-30 "రేడియో వార్తావాహిని", 7-40 విరామ సంగీతం, 7-45 క్రీడాలోకం, 8-00 మద్రాస్ బి వరె, 8-30 శంకర్, ఎ. మాత్యూస్: సితార్, వయొలిన్, 8-45 వన్య మృగ జీవనం, 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 జాతీయ కార్యక్రమము, 9-50 సుగమ్‌సంగీత్, 10-00 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్ దర్బారీ కానడ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, 2-20 ఎ. మృదాధాని, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వరె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వరె. 9-00 అం-వా, 9-15 రాధావల్లీధర విలాస నాటకమునుండి పాటలు, 9-30 హైద్రాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 శుభోదయము ప్రసార విశేషాలు మారినవి (వానిలాలరచన) బృందగానం, 6-40 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వరె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-30 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 లలితసంగీతం: టి. పూర్ణచంద్రరావు, 8-00 మద్రాస్ బి వరె, 8-30 ఎ. ఐ.ఆర్. వాద్యబృందం, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: టి. పూర్ణచంద్రరావు, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-50 వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదుజిల్లా గీత పారిశ్రామిక సహకారసంఘం

హైద్రాబాద్, అక్టోబరు 3

గత్రీకాటూకాలోగల గీత పారిశ్రామిక సహకార సంఘాల సర్వసభ్య సమావేశము సెప్టెంబరు 24న హైదరాబాదు నగరములో జిల్లా గీత పారిశ్రామిక సంఘాధ్యక్షులు శ్రీ డాక్టరు జి. విఠల్ రావు అధ్యక్షతన జరిగినది అంగులో (1960-61) సంవత్సరములో గీతపరిశ్రమ నడుపు విధానమును గురించి చర్చలు జరిపి తగు నిర్ణయములు గైకొనబడినవి. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ దయానందగౌడ్ సంఘము సాధించిన ప్రగతిని వివరీకరించారు. డాక్టరు విఠల్ రావు తమ అధ్యక్షోపన్యాసములో ముస్తాజిరీ విధానమునకన్న సహకార విధానమెట్లు మెరుగో నిరూపించారు.

పర్గీతాలూకాలోగల గీత పారిశ్రామిక సహకార సంఘాల సర్వసభ్య సమావేశము సెప్టెంబరు 25న మహమ్మదాబాదులో తాలూకా గీత పారిశ్రామిక సంఘాధ్యక్షులు శ్రీ వి. లింగయ్య అధ్యక్షతన జరిగినది. జిల్లా గీత పారిశ్రామిక సంఘాధ్యక్షులు శ్రీ డాక్టరు జి. విఠల్ రావు తమ యుపన్యాసమునందు గీత పరిశ్రమలో సహకార సంఘాలెదుర్కొనుచున్న యిబ్బందులను వివరీకరించి వాని నివారణోపాయములు సూచించారు జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. దయానంద గౌడ్ సమైక్య కృషి ప్రాధాన్యమునువివరీకరించారు.

చేవెళ్ళ తాలూకాలోగల గీతపారిశ్రామిక సహకార సంఘాల సర్వసభ్య సమావేశము చేవెళ్ల దేవాలయములో తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ నారాయణ అధ్యక్షతన సెప్టెంబరు 23 జరిగినది. జిల్లా గీతపారిశ్రామిక సంఘాధ్యక్షులు తమ యుపన్యాసములో గీత పారిశ్రామికులు కడు బీదవారు గావున మెడ్రాస్లు తరగతులకు లభించు సౌకర్యము లన్నియు వీరికిని గలుగ జేయవలసినదిగా ప్రభుత్వంను కోరారు. జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. దయానందగౌడ్ తమ బాలురందరినీ విద్యావంతులను జేయవలసినదిగా గీత పారిశ్రామికులను కోరారు.

తాండూరు తాలూకాలోగల గీత పారిశ్రామిక సహకార సంఘాల సర్వసభ్య సమావేశము సెప్టెంబరు 25న తాండూరులో తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ చందుల ఎల్లయ్య అధ్యక్షతన జరిగినది. జిల్లాగీత పారిశ్రామిక సంఘ ప్రధానకార్యదర్శి ముస్తాజర్లు సహకారసంఘములకు గలిగించుచున్న ఆటంకములు వానికిరకట్టు ఉపాయములను సూచించారు.

వికారాబాద్ తాలూకాలోగల గీతపారిశ్రామిక సహకారసంఘాల సర్వసభ్య సమావేశం ఎల్లకొండ గ్రామంలో జిల్లా గీత పారిశ్రామిక సంఘ ప్రధానకార్యదర్శి అధ్యక్షతన జరిగినది.

అమెరికాకు ఇండియా పంచదార ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టో 3

భారతదేశం నుండి పంచదారను దిగుమతి చేసుకోడానికి అమెరికా సుముఖంగానే ఉన్నట్లు తెలియవచ్చింది.

అమెరికా పంచదార దిగుమతులన్నీ అంతర్జాతీయ పంచదార ఒప్పందాన్నిబట్టి నడుస్తుంటాయి. అందులో ఇండియా పక్ష్యరాజ్యం కాదు. ఒకవేళ ఇండియా పంచదారను అమెరికాకు ఎగుమతి చేయాలంటే ఆ ఒప్పందంలోచేరి ఎగుమతి కోటాను పొందాలి.

ఇండియాలోని అదనపు పంచదారను అమెరికాకు ఎగుమతి చేయాలని గత రెండు నెలలుగా సంప్రదింపులు సాగుతున్నాయి.

శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం కార్డులు చల్లగాలి సంగీతరూపకము, 1-30 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 లలితసంగీతం: టి. పూర్ణచంద్రరావు, 8-00 మద్రాస్ బి వరె, 8-30 ఎ. ఐ.ఆర్. వాద్యబృందం, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: టి. పూర్ణచంద్రరావు, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-50 వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గ్రామ వార్తలు

గ్రామ పోయకుల శిక్షణ శిబిరము

నారాయణపురము, అక్టో 3

నారాయణపురము పంచాయతీ సమితిలోని కోళ్లాపురం గ్రామమున 25నుండి 27 సెప్టెంబర్ వరకు మూడు రోజులపాటు గ్రామసహాయకులశిక్షణ శిబిరములో ఏర్పాటు చేయబడినది. శ్రీ మల్లె మోహన్ రెడ్డి (గుడిమల్కాపూర్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు) యీ శిబిరమునకు ప్రారంభోత్సవము జరిపిరి. శ్రీయుతులు జి. రంగయ్య, అబ్దుల్ మాజిద్, సాంబయ్య వరసగా మూడురోజులు అధ్యక్షులుగా ఎన్నుకొనబడి కార్యక్రమమును జరిపిరి 62 గురు గ్రామ సహాయకులకు పచ్చియాకుఎరువులు, సహకార వ్యవసాయము, పరిశ్రమా క్షేత్రములు, సాంఘిక సేవ, పశు సంరక్షణ మరియుకృత్రిమపిండోత్పత్తి విధానము, పంచాయతీల విధులు తదితరములనుగూర్చి శ్రీ యుతులు ఆనందరావు, మొయినుద్దీను, శ్రీనివాసరావు, వి. విశ్వం, గోవిందరెడ్డి, కోనారెడ్డిగారలు శిక్షణనిచ్చిరి. సమితి అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి శిబిరవాసులకు స్వయంసేవా భావముల సలవరపుకొని దేశాభివృద్ధికి తోడ్పడుట ఈనాడు మిగుల ఆవశ్యకమని ఉద్బోధించిరి. ఆటలలో గెలుపొందిన గ్రామసహాయకులకు, బాలురకు శ్రీ మోహనరెడ్డి బహుమతి ప్రదానముచేసిరి. ప్రతిదినము బుర్రకథలు, చిరుతలరామాయణము, భజనలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమములు గ్రామాలంకరణము జరిపి మూడు దినములును ఒక పండుగవలె గ్రామస్థులువేడుకగ శిబిరమునువిజయవంతముచేసిరి. శ్రీ భాజా అహ్మద్ కృతజ్ఞతలతో శిబిరము ముగిసినది.

అమర్‌చింత చేనేత సహకార సంఘము

అమర్‌చింత, అక్టో 3

అమర్‌చింత చేనేత సహకార సంఘము సర్వసభ్య సమావేశము ది. 26-9-60 న. శ్రీ మంకాలి భూషన్నగారి అధ్యక్షతలో జరిగినది. ఈ సభను శ్రీ డి మురళీధర్ రెడ్డి, యం. యల్. ఏ గారు ఉద్ఘాటన చేశారు. శ్రీ గామాల నారాయణగారు, శ్రీ నామాల కొండయ్య హెడ్మాస్టరుగారు మరియు శ్రీ ఆర్. యస్. మహేంద్రికర్‌గారు, చేనేత పరిశ్రమ గురించి, మరియు 3వ పంచవర్ష ప్రణాళికలో దాని స్థానము గురించి ప్రసంగించారు. వార్షిక నివేదిక అంగీకారము తర్వాత కొత్త ఎన్నికలలో యీ క్రిందివారు ఎన్నుకోబడినారు.

శ్రీ నాగమల్ నారాయణగారు, అధ్యక్షులు, శ్రీ మంకాలి భూషన్నగారు, ఉపాధ్యక్షులు, శ్రీ సారంగి చిన్న కుర్మణగారు, కోశాధికారి శ్రీ తిరుమల సాంజన్నగారు, కార్యదర్శి, శ్రీ గోరింటు రంగలనయ్యగారు, సభ్యులు, శ్రీ నాగుమల్ కుర్మణ, శ్రీ తాడిగి బలయ్య, శ్రీ అబ్దుల్ కరీం, శ్రీ జతులి అమ్మయ్య, శ్రీ మాకం నరసిములు, శ్రీ క్యామ బాలప్ప గారలు.

ఉదయము సంఘ ఆవరణములో శ్రీ ఆర్. యస్. మహేంద్రకర్ గారు సహకార పతాకమును ఎగుర వేసిరి.

ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్టు హైస్కూలు స్నాతకోత్సవము

ఇల్లెందు, అక్టో 3

సెప్టెంబరు 3లాఖరుకు ముగిసిన ఫారెస్టుగార్డు శాఖ స్నాతకోత్సవము సెప్టెంబరు 27వ తేదిన ఇల్లెందు గ్రామములో జరిగెను. ఫారెస్టు స్కూలు క్రీడాస్థలమునందు విద్యార్థులకు ఆటల పోటీలు జరిగెను. స్కూలు ప్రధానాచార్యులు శ్రీ తురగా చెన్నకేశవరావు నివేదికను సమర్పించిరి. ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ బి. యన్. జయసింహ ఉత్సవమునకు అధ్యక్షత వహించి విద్యార్థులకు యోగ్యతా పత్రములు, బహుమతులు పంచిపెట్టిరి. ఇల్లెందు హైస్కూలు విద్యార్థులు వినోద ప్రదర్శన మొనంగిరి. స్కూలు అధ్యాపకులు శ్రీ బషీర్ ఉద్దీన్ అలీఖాన్ వందన సమర్పణముతో సభ ముగిసెను.

(ఒ వి)

తీగేడు నుండి నారాయణపురం వరకు రోడు

దేవరకొండ, అక్టో 3

సాగార్జునసాగర్ రోడ్డు దేవరకొండ తాలూకా తీగేడు నుంచి సంస్థాననారాయణపురము (3½ మైళ్లు) వరకు 12వేల రూపాయల ఖర్చుతో నిర్మాణానికి మంజూరు అయినట్టు తెలిసినది. ఆ పని కరువు ఫండునుంచి చేయించడానికి నల్లగొండ కలెక్టరు జిల్లా పరిషత్తువారు ప్రభుత్వానికి వ్రాశారు. దేవరకొండ తాలూకా ప్రజలు చాలా వెనుకబడియున్నారు. మొదటి నుంచి కరువు ప్రాంతము. ఈవున యీ పని త్వరలో ప్రారంభించాలని ప్రజలు కోరుకున్నారు.

జడ్‌చర్ల యువకమండలి ఎన్నికలు

జడ్‌చర్ల, అక్టో 3

సెప్టెంబర్ 25వ తేదీన జడ్‌చర్ల శ్రీ కృష్ణాటాకీసులో యువజనసమావేశము జరిగెను. శ్రీ కొత్త శేషవులు పంచాయితి సమితి అధ్యక్షులవారి అధ్యక్షతన శ్రీ ఎ భీమయ్య (ఎం. ఇ ఓ) "యువకమండలి" కార్యవర్గ సభ్యుల ఎన్నికలను జరిపించినప్పుడు ఈదిగువవారు ఎన్నికైనారు:

శ్రీయుతులు పొత్తి పరయ్యగుప్త (అధ్యక్షుడు), బి. జంగయ్య (ఉపాధ్యక్షుడు), కె.వి.రెడ్డి (కార్యదర్శి), శివ్వా బాలస్వామి (కోశాధిపతి), గంధం చంద్రమౌళి, చిగుళ్లపల్లి రంగయ్య (ఆడిటర్లు).

యువకుల ప్రాముఖ్యమునుగూర్చి శ్రీ వి. వెంకటేశ్వర్లు (బి. డి. ఓ) మరియు శ్రీ కొత్త శేషవులు మాట్లాడిరి. సమావేశము కార్యదర్శి కృతజ్ఞతలతో ముగిసింది.

పైపిస్టుకు శిక్షవిధింపు

భువనగిరి, అక్టోబర్ 3

స్థానిక సినిమా మేనేజరుతో తగవులాడి టికెట్టు లేకుండ సినిమాహాలులో ఆక్రమముగా ప్రవేశించిన నేరమునకు గాను ఎలిక్ట్రికల్ ఇంజినీరు ఆఫీసులోని ఒకపైపిస్టుకు రూ. 10/- జరిమానా చెల్లించవలెననియు లేని తీరున 3 దినముల శిక్ష అనుభవింపవలయునని మున్సిఫ్ మెజిస్ట్రేట్ (భువనగిరి) గారిచే తీర్పు ఇవ్వబడింది. (ఒ.వి.)

ఉపాధ్యాయుల కొరత

భువనగిరి, అక్టో 3

భువనగిరి గంజులో గల బాలబాలికల పాఠశాలలో బాలురసంఖ్యనానాటికి పెరిగినను ఉపాధ్యాయులసంఖ్య మాత్రము పెరుగుటలేదు కానవిద్యాశాఖాధికారులు గమనించి త్వరగా ఉపాధ్యాయులను నియమించగలరనీ, చాలమంది బాలబాలికలనుచేర్చుకొనుటకు తగిన వసతిని యేర్పరచగలరనీ పురజనులు విజ్ఞప్తిచేయుచున్నారు.

ఆర్యసమాజ దసరా ఉత్సవములు

నిజామాబాద్, అక్టోబర్ 3

ప్రతి సంవత్సరము జరుగునట్లే ఈ సంవత్సరముగూడ నిజామాబాద్ ఆర్యసమాజము పడమున దసరా పండుగలతో వైభవముగా జరుపబడినవి. ఉదయము బృహద్యజ్ఞము, తదుపరి ఆర్యసమాజాధ్యక్షులు శ్రీ ముక్కా అయోధ్యారాంగుప్తచే ధ్వజారోహణము చేయబడెను. తరువాత పండుగ ప్రాముఖ్యమును గురించి శ్రీ కృష్ణమూర్తి, యం. గంగారాం గోవర్ధన్‌లాల్, కె.వి. గంగాధర్, మన్సారాం గుప్త, టి. వి. నరసింహము, లక్ష్మీనివాస్ జాజు, పాత్రిరాములు గుప్త సమాజపు మంత్రి శ్రీ చిలుక మల్లయ్య ఉపన్యసించినారు.

సాయంత్రము ఆర్యసమాజ మందిరమునుండి, ఆర్యసమాజ కోశాధ్యక్షులు శ్రీ గజవాడ మాణిక్యంగుప్త నాయకత్వమున గొప్ప ఊరేగింపు పట్టణపు ముఖ్యవీధులనుండి తరలెను. ఊరేగింపు వనముచేరిన తరువాత సంధ్యావందనాది సాయంకాల విధులు నెరవేర్చిన పిమ్మట తిరిగి జయప్రదముగా నార్యసమాజ మందిరమును జేరెను. ఆర్యసమాజ ఉపమంత్రి శ్రీ సత్యవ్రతవర్మ ధన్యవాదములతో కార్యక్రమము సమాప్తమయ్యెను.

కొత్తూరు గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవాలు

కొత్తూరు, అక్టో 3

కొత్తూరు గ్రామములో పంచాయతీరాజ్ దినోత్సవము అక్టోబరు 1న జరుపబడినది. ఉదయము ప్రభాత్ ఫేరీ జరుపబడెను. తరువాత గ్రామ చావిడివద్ద 5 గజములలోతు 4 గజముల వెడల్పుగల గుంతను శ్రమదానముతో పూడ్చినారు. శ్రమదాన కృషికి టి. చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవము జరుపబడింది. సర్‌పంచ్ కె. కిష్టయ్య, ఉపసర్‌పంచ్ శ్రీనివాసప్రసాద్ తదితర సభ్యులు గ్రామనవయువకులు కనీసము 40 మంది పాల్గొనినారు. సాయంత్రం బహిరంగసభ, తేనీటి విందు జరిగినవి.

నగర వార్తలు

నారసింగ్ ఉన్నతపాఠశాల

నారసింగ్ ఉన్నతపాఠశాలలో గాంధీజయంతి నిన్న వైభవంగా జరుపుకోబడింది. హెడ్‌మాస్టర్ శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దిగంబరరావు గాంధీజీ బోధనల్ని ప్రజలు అమలు జరపాలన్నారు. సూత్రయజ్ఞం, బహుమతి ప్రదానం జరిగినవి. ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రమదానంలో పాల్గొని 100 గజాల రోడ్డును నిర్మించారు. వినోదకార్యక్రమము కూడా జరిగింది.

డి.సి.ఆర్. మిల్స్ కార్మికుల అభ్యర్థనలు

డి.సి.ఆర్. మిల్స్ కార్మిక సంఘ జనరల్ కౌన్సిల్ నిన్న శ్రీ ఎల్లప్ప అధ్యక్షతలో సమావేశమైఆంధ్రప్రదేశ్ టెక్సుటైల్ కార్మికసంఘంతో ఒప్పందం కుదుర్చుకొన్న తరువాత మిల్స్‌లోని పరిస్థితిని సమీక్షించినది. కార్మికుల్ని, ప్రజల్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కౌన్సిల్ తీర్మానాలు చేసింది.

జనరల్ కౌన్సిల్ ఒకతీర్మానంలో కార్మికుల ప్రయోజనానికై నిరాహారదీక్ష నిర్వహించిన శ్రీ ఎల్లప్పను అభినందించినది.

పనిభారం గురించిపరిశీలించడానికి త్రైపాక్షికసంఘాన్ని ఏర్పాటుచేయాలని కౌన్సిల్ కార్మికమంత్రికి విజ్ఞప్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ టెక్సుటైల్ కార్మికుల ఫెడరేషన్‌ను నెలకొల్పినందుకు కౌన్సిలు తన హర్షాన్ని ప్రకటించినది.

బర్మారాజధానిలో గాంధీజయంతి

రంగూన్, అక్టో 3

ఇక్కడి భారతీయులు గతరాత్రి గాంధీజయంతి సందర్భంగా గాంధీ స్మారక మందిరంలో సమావేశం జరిపారు.

బర్మా పరిశ్రమలమంత్రి హోజియు అధ్యక్షతవహిస్తూ భారత స్వాతంత్ర్య సిద్ధికి మహాత్మాగాంధీ ప్రశాంతంగా చేసినకృషిని అభినందించారు.

భారతరాయబారి కార్యాలయ ప్రతినిధి శ్రీ రామచంద్రన్ కూడ పాల్గొనంగించారు.

ఇందూలాల్ యాజ్ఞిక్

అహ్మదాబాద్, అక్టో 2

మృతవీరుల స్మారక చిహ్న స్థాపన సమస్యపై ఇందులాల్ యాజ్ఞిక్ ఎం. పి. తో సహా 31 మంది నేడు సత్యాగ్రహం జరిపి అరెస్టయినారు.

సంపత్తిదానం చేసిన పారిశ్రామిక వేత్తలు

బొంబాయి, అక్టో 3

సంపత్తిదానం కావించాల్సిందిగా ఆచార్య వినోబాభావే కావించిన విజ్ఞప్తి నమరించి ముగ్గురు పారిశ్రామిక వేత్తలు తమ ఆదాయాల నుండి కొంతభాగం దానమివ్వడానికి సంసిద్ధతను తెలిపారు.

గాంధీ జయంతి సందర్భంగా నిన్న ఏర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. మాసానీ యీ విషయం ప్రకటించారు.

సంపత్తి దానానికి పూనుకున్న ముగ్గురు పారిశ్రామిక వేత్తలు వీరు: కె.ఆర్.డి. తాతా, ధరంసే ఎం. ఖటావ్, అరవింద్ మఫత్‌లాల్.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం న్యూయార్క్‌లోనే

న్యూయార్క్, అక్టో 3

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చర్చసందర్భంగా మరో సారి న్యూయార్క్ రావాలని తాననుకోవడం లేదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ న్యూయార్క్‌పోలీసు కమీషనర్‌కు పంపిన ఒకలేఖలో పేర్కొన్నాడు.

30 వ సంయుక్త వారం

గురుదత్ సమర్పించు

చౌధ్వీ కా చాంద్

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 6-30, 9-30. గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

(Trupix)

నేటి రాత్రి

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి

తా॥ అంజలీ, నాగేశ్వరరావు.

సుభాష్

ముషీరాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

Trupix

6 సంయుక్త వారము

హైద్రాబాద్ మూవీస్ సమర్పించు:

జల్సారాయుడు (తెలుగు)

(సారథి స్టూడియోలో తీయబడిన చిత్రము)

తా: జమున, జగ్గయ్య, కన్నాంబ, గుమ్మడి, హేమలత, ముక్కామల.

జమ్‌ఖుడ్ - హైద్రాబాదు రాజేశ్వర్ - సికింద్రాబాదు

ఆటలు: 6-30, 9-30 గం॥

(హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్)

మరియు శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

(Trupix) —వాణి ఫిల్మ్స్ విడుదల.

6 వ సంయుక్త వారము

అద్భుత వినోదంసచిత్రము

జోహార్ ఫిల్మ్సు

బేవఖూఫ్

తా: కిషోర్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ.ఎస్. జోహార్, కృష్ణకుమారి.

రచన, నిర్మాణము. దర్శకత్వం (ఇంటర్ నేషనల్ ఖ్యాతి)

ఐ. ఎస్. జోహార్.

దిల్‌షాద్ హైద్రాబాద్. 3-00, 6-15, 9-30 గం॥

లిబర్టి హైద్రాబాద్. ఆటలు: 6-15, 9-30 గం॥

మినర్వా సికింద్రాబాద్.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

పి. వి. వి. ఎస్. ఎం. వారి

* భక్త విక్రమార్క (తెలుగు) *

తా॥ యన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచలకుమారి, రీటా, పద్మిని, రాజరాజేశ్వరి.

దర్శకత్వం: జంపన ఎం.ఏ.బి.ఎడ్. సంగీతం: పెండ్యాల.

దీపక్ మహల్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్. శ్రీప్రభాత్ - నిజామాబాదు. —అమర్ పిక్చర్స్ విడుదల.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

పాలేరు వాసపాటు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, అక్టోబర్ 3

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాంలు	60-75 64 56
గర్కలు	55-40 57-20
పాలక్కులు	58-10 60-75
24 నంబర్లు	64 30 63-90
బంగారుతీగెలు	61-65 63-10
గుజ్జులు	61-65 63-40
గొట్టెలియ్యం	52-70 54-50
కుసుమలియ్యం	53-10 59-90
దొడ్డు బిర్యం	53-30 57-50
నెంబరు కొ॥	65-10 60-75
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	65-20 72-35
నూకలు	42-30 45-10
బన్సిగోధుమలు	64-30 70-75
కుస్మలు	55 37 53-5
కందులు పెద్దవి కొ॥	43-76 47.33
కందులు చిన్నవి కొ॥	39 3 42-87
మినుములు	41-8 46 44
సెనగలు	46.7 50-0
తెల్లం	41-68 50-0
పెసళ్ళు కొ॥	41-8 42-84
తెల్లజొన్నలు	46-0 47.33
ఎచ్చ జొన్నలు	41-97 42.97
మిరపకాయలు	185-0-0 221-0
వనుపు	110-74 116-10
ఉల్లిగడ్డ కొ॥	13-40 16.97
చింతపండు కొ॥	71-45-0 117-0
నల్లవుల్లిపలు	
తెల్లనువ్వులు	114-32 116 10
నద్దలు	42-87 44 65
పెద్ద కందిపప్పు	66-98 70-75
చిన్న కందిపప్పు	58-5 60-73
సెనగపప్పు	48-23 30 49-12
పెసరపప్పు	48-23 50-1
మినుప పప్పు	56-0 23-0
ఆముదాలు	64-30-0 66-9
లంకపిండి	42-87 43.76
ఇలాతికాయ చి॥	
ఘెర్రనువ్వులు	107-17-0 110-0
యెర్రబొబ్బర్లు	
అల్లం	53-0-0 68.55
యెల్లిగడ్డ	40-19- 53-58
పల్కుమానె	214-34-0
అలుగడ్డ	40-19
ధనియాలు	109-0 130-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైదరాబాద్, అక్టోబర్ 3

బంగారం	184-4-0
అపోక్ ఫిన్	134 8-0
సమక్	87-0-0
వెండి 100 తు॥	221-0-0
చిల్లర	2-4-0

12 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్ వారి:
అభిమానమ్

తా: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, చలమ్, సావిత్రి, కన్నాంబ, కృష్ణకుమారి.

కమల్
హైదరాబాదు.
అలంకార్
సికిందరాబాదు.
ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
రామా - వరంగల్.
భారత్ - కరీంనగర్.
(Nima) రాజశ్రీ విడుదల.

ఆరోగ్యం, పారిశుద్ధ్యం

"ఆరోగ్యమే మహాభాగ్యం" అన్నారుపెద్దలు. ప్రపంచంలో ప్రజలకు ఆది అమూల్యమైనది కూడా. ఒక ప్రాచీన వైద్య గ్రంథంలో "ధర్మార్థ కామమోక్షం ఆరోగ్యాన్ మూలఉద్ధానం" అన్న సంస్కృత వాక్యమున్నది. అంటే అధ్యాత్మిక, భౌతిక, కళాత్మక, సాంఘిక అభివృద్ధికి ఆరోగ్యం అతిముఖ్యమన్నమాట.

ఈ ఉదాత్త ఆశయం భారత రాజ్యాంగంలో పొందుపరచబడింది. ప్రజలయొక్క పోషకశక్తిని జీవన ప్రమాణాలను, ప్రజల ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వంయొక్క ప్రాథమిక బాధ్యతలలో ఒకటిగా రాజ్యాంగంలో పేర్కొనబడింది.

ఆరోగ్యాన్ని అనుభవించడం మానవుడియొక్క ప్రాథమిక హక్కులలో ఒకటని ప్రపంచారోగ్య సంస్థ నిబంధనావళిలోకూడా వెల్లడింపబడింది. ప్రజలకు ఆరోగ్యాన్ని సమకూర్చే బాధ్యత ప్రభుత్వంయొక్క ప్రధాన కర్తవ్యాలలో ఒకటని యీనాడు దాదాపు అన్ని దేశాలు అంగీకరించాయి.

జాతీయ అభివృద్ధి కార్యక్రమాలలో ఆరోగ్య రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. ఎందువల్లనంటే వ్యాధులు ప్రజలకు అనేక అరిష్టాలు కలిగిస్తాయి. అంగవైకల్యం, చిన్న వయస్సులో మరణించడం మొదలైనవి సంభవించడమేగాక రోగులకు శోకార్యాలు కల్పించడం మొదలైనభారాలు ఎక్కువపుతాయి. అనారోగ్యం, జీవిత సుఖాన్ని లేకుండా చేయడమేగాక ఆర్జనశక్తినికూడా క్షీణింపచేస్తుంది. ఆదాయం తగ్గుదలవల్ల జీవన ప్రమాణం సన్నగిలిపోయి తిరిగి వ్యాధిగ్రస్తులు కావడానికి అవకాశం వుంది. ఇది ఒక విషచక్రం లాంటిది.

సంపదాభివృద్ధికిమనుష్యుడియొక్క ఆయుర్దాయంతో ప్రత్యక్ష సంబంధమున్నది. భారతదేశంలో పురుషుల సగటు ఆయుర్దాయం 41.7 స్త్రీల సగటు ఆయుర్దాయం 42.1 సంవత్సరాలని అంచనా వేయబడింది. సాధారణంగా పిల్లలు 15 ఏళ్ళవయస్సు వచ్చే వరకూ ఆర్జించడమే వుండదు. సంతానం ఆర్జించే దశవరకూ వారికి ఖర్చు పెట్టే మొత్తం చెప్పుకోదగినదిగానే వుంటుంది. 35 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి అత్యధికఆర్జనశక్తి వుంటుంది మనదేశంలో ఆ వయస్సు రమారమి లోనే మరణాలు సంభవిస్తున్నాయి. విద్య, శిక్షణలకు ఎంతో సొమ్ము ఖర్చు పెట్టడం జరుగుతుంది. కాని దానికి తగినట్లు ప్రతిఫలం రావడంలేదు. పై కారణాలవల్లనే మన అభివృద్ధి కార్యక్రమాలలో ఆరోగ్యరక్షణ, అభివృద్ధి కృషికి అత్యంత ప్రధాన స్థానము యివ్వబడుతున్నది.

మానవుడియొక్క పోషక శక్తి పెంపుదల, వ్యాయామం, వినోదం, పారిశుద్ధ్యాలవల్ల మానవుడి యొక్క జీవితాన్ని సుఖప్రదంచేయడం ఒక పద్ధతి. వ్యాధులు వచ్చినప్పుడు మొదట్లోనే జాగ్రత్త పడి వాటిని తెలుసుకొని వాటిని నిరోధించడానికి కృషి చేయడం రెండవపద్ధతి. దేశములో వున్న వ్యాధులలో నూటికి 60వంతులు నిరోధించడానికి వీలున్నవే. మలేరియా, ప్లేగు, యాస్ మొదలైన వ్యాధుల నిరోధం విషయంలో ప్రశంసనీయమైన కృషి జరుగుతున్నది.

కలరా, టైఫాయిడ్, రక్తగ్రహిణి అతిసారం మొదలైన వ్యాధులు నీరు, ఆహారం, ఈగలు, పరిశుభ్రత లోపం మొదలైన వాటివల్ల కలుగుతున్నాయి. మశూచికూడా పశ్చిమదేశాలలోవలెనే నిర్మూలించవచ్చును. మనదేశములో ఇంకా ప్రాణనష్టం కూడా జరుగుతుంది. కొన్ని ప్రాంతాలలోని ప్రజలలో నూటికి 60, 70 మంది కొంకిపురుగు తదితర క్రిములవల్ల జనించే వ్యాధులతో బాధ పడుతున్నారు. టి. బి. వ్యాధి ఇంకా పెద్ద సమస్యగానేవుంది. ఒక ఏడాదిలోపుట్టే ప్రతి వెయ్యిమందిలోనూ సుమారు 100 మంది మొదటి పుట్టినరోజు జరుపుకోడానికి కూడా నోచుకోడం లేదు. ఇవి మన ఆరోగ్య సమస్యలు.

ఈ వ్యాధులు సంభవించడానికిగల కారణాలు గుర్తించి మన సాధన సంపత్తిని వినియోగించి స్వయం కృషితోనే యీ సమస్యలను పరిష్కరించవచ్చును.

మన నిత్య జీవితంలో మన ఆరోగ్యాలను నాశనం చేసేవి అనేకం వున్నాయి. మనం మొదట్లోనే తగు జాగ్రత్త తీసుకోకపోతే మనం అనేక చిక్కులపాలై కొన్ని సందర్భాలలో మరణాలుకూడా దారితీయడంకద్దు. నీటి [illegible] పురాణ వ్యాధులంటారు. టి. బి., కుష్ఠు పోషకశక్తి లోపంవల్ల కలిగే వ్యాధులు. కాన్సరు వ్యాధి కంతులు మొదలైనవి మనదేశంలో యింకా మెచ్చుగా వున్నాయి.

మరికొన్ని రకాల క్రిములవల్ల కొన్ని రోజులలోనూ వారాలలోనూ వ్యాధులు కుదురుతాయి. కలరా, టైఫాయిడ్, మశూచి, ప్లేగు, టైఫస్ ఇంఫ్లుయెంజా మొదలైనవి. పైవాటిలో కొన్ని కొన్ని ప్రాంతాలలో ఋతువులవారీగా వస్తూ వుంటాయి.

వ్యాధులకు కారణాలేమిటి?

మనకంటికి కనపడని సూక్ష్మక్రిములేగాక ఆ క్రిములు మన శరీరాలలో స్థావరం ఏర్పర్చుకుని అక్కడ వృద్ధిపొంది, మన శరీరంలోని వ్యాధి నిరోధకశక్తిని క్షీణింపజేసి అప్పుడు మనపై దెబ్బతీస్తున్నాయి. అజ్ఞానం, మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలు, అలవాట్లు, ఆచారాలు, ఆరోగ్యం, వ్యాధులపట్ల మన వైఖరులు ఇందుకు ప్రధాన కారణాలు.

వ్యాధులుకూడా యుద్ధాలవలెనే మానవుడు సృష్టించుకునేవే. దేవతల ఆగ్రహావేశాలవల్ల రోగాలు వస్తున్నాయనీ, బలులు మొదలైన వాటినిఇచ్చి ఆ దేవతలను సంతృప్తిపరిస్తే వ్యాధులు తగ్గుతాయనీ వేల సంవత్సరాలక్రిందట మానవుడు అనుకోడం మొదలుపెట్టాడు. "గతజన్మేనకృతంపాపం వ్యాధి రూపేణ పీడితం" అన్న విశ్వాసం కలవారూ వున్నారు. దుష్టశక్తులవల్ల రోగాలు వస్తున్నాయన్న విశ్వాసం మరికొందరికి వుంది. దృష్టిదోషంవల్ల కూడా కొన్ని రోగాలు వస్తాయనడం కద్దు. ఈ నమ్మకాలన్నీ ఇప్పటికీ మనలో వున్నాయి. విద్యావంతులు సైతం తమకు తెలిసో, తెలియకో యీ నమ్మకాలకు గురి అవుతూనే వున్నారు.

వ్యక్తిగతంగానూ, పరిసరాల్లోనూ పరిశుభ్రత పాటించకపోవడం రెండవ కారణం. అనుదినం మన వ్యక్తిగత పరిశుభ్రతను ఉల్లంఘిస్తూనే వుంటాం. మన శరీరాన్ని పరిశుభ్రంగా వుంచుకుంటే అనేక వ్యాధిక్రిములు మన శరీరంలోకి చొరలేవు. ఆహారం తీసుకునేముందు, మలవిసర్జనానంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్న నియమం పాటిస్తే తిను బండారాలపైన ఈగలు ముసరకుండా కట్టుదిట్టాలు చేస్తే, కాచి చల్లార్చిన నీరు త్రాగితే కలరా, టైఫాయిడ్ వ్యాధుల ఋతువు వచ్చేముందు రక్షణ ఇంజెక్షన్లు టీకాలు వేయించుకుంటే వ్యాధి సోకడానికి అవకాశం వుండదు.

రక్షణ ఆహారాలు

పరిశుభ్రతతోపాటు మన శరీరం యొక్క వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోడానికి తోడ్పడే ఆహారాలను తీసుకోవడంఅవసరం. అందుకు పనికివచ్చే ఆహారాన్ని ప్రతిరోజూ తగినంత తీసుకోవాలి. ఆకుకూరలు, కాయకూరలు, మొక్కమొల్చిన కాయధాన్యాలు, చిక్కుడు, పప్పులు, పాలు, కోడిగుడ్డు, చేపలు, మాంసం ప్రతిరోజూ తింటే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది. ఈ సామాన్య సూత్రాలను పాటించకపోతే వ్యాధులకు లోనుకావల్సి వుంటుంది.

పరిసరాలు పరిశుభ్రంగా వుంచకపోవడం మూడవ కారణం. అనేక గ్రామాలలోను, పట్టణాలలోనూ పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా వుండవు. దుమ్ము, ధూళి, చెత్తకుప్పలువుంటాయి. మంచి నీటి సరఫరా లోపాలు, మలమూత్రాలు దూరంగా తీసుకుపోయే సౌకర్యాలలోపం, మురుగు పారుదల సౌకర్యాలలోపం, చెత్తకుప్పలు తీసివేయడం పరిశుభ్రమైన వెల్తురు వచ్చే ఇళ్ళు లేకపోవడంవల్ల అంటువ్యాధులు వస్తాయి.

పశ్చిమ దేశాలలో నీరు, పాలు, ఆహారాలద్వారా వచ్చే వ్యాధులను పారిశుద్ధ్య నిబంధనలనుపాటించి నిరోధించగలుగుతున్నారు. మన ప్రజలు ఆర్థికంగా బీదవారైనా స్వయంకృషి ద్వారా తమ ఇళ్ళూ, చుట్టుప్రక్కలా పరిశుభ్రంగా వుంచుకోడానికి ప్రయత్నించవచ్చును.

నగరాలలోనూ, గ్రామాలలోనూ మురుగు పారుదల సౌకర్యాల లోపంవల్ల మురికికుంటలవల్ల దోమలు అక్కడ కాపురముండి మలేరియా, బోదవ్యాధులను కలిగిస్తున్నాయి. పొలాలలోనూ ఇళ్ల చుట్టుప్రక్కలా మలవిసర్జనం చేయడంవల్ల రక్తగ్రహణి, అతిసారం, కొంకిపురుగు వ్యాధులు వ్యాప్తిచెందుతున్నాయి.

గాలి రాని ఇళ్లు, గుడిసెలలో కాపురముంటూ రద్దీ ఎక్కువ కావడంవల్ల టి. బి., కుష్ఠు, ఇంఫ్లుయెంజా మొదలైన వ్యాధులు వస్తున్నాయి. పారిశుద్ధ్యం లోపంవల్లనే అనేక వ్యాధులు వస్తున్నాయి.

అందువల్ల వ్యాధులు అపరిశుభ్రతలపై మనం నిరంతర యుద్ధం సాగించాలి. శరీరం, దుస్తులు, ఆహారం, ఇళ్లు పరిసరాలను పరిశుభ్రంగావుంచుకోడమే మన ప్రధాన కర్తవ్యం.

సంక్షిప్తవార్తలు

దక్షిణాఫ్రికాప్రభుత్వంపై గిరిజనుల తిరుగుబాటు

జోహాన్స్‌బర్గు: దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుమారు 10 లక్షలమంది గిరిజనులు ఎదురుతిరిగినట్లు "కంటార్టు" అనే పత్రిక వ్రాసింది.

మిల్లు పైకప్పుకూలి స్త్రీమృతి

జబల్‌పూర్: ఇక్కడొక మిల్లు పైకప్పుకూలి 50 సం॥రాల స్త్రీ చనిపోవడం, మరో20మంది స్త్రీలు, ముగ్గురు పిల్లలు గాయపడటంజరిగింది. దళారా ఊరేగింపును చూడటానికై సుమారు 500 మంది స్త్రీలు, పిల్లలు ఆ మిల్లుకప్పు ఎక్కారు.

700 గుర్రాలమృతి

దక్షిణాఫ్రికా గుర్రాలవ్యాధివలన సుమారు 700 గుర్రాలు గత ఆగస్టు నుండి జబల్‌పూర్‌లో చనిపోయినవని పశువైద్యశాఖ ప్రకటించినది.

పాకిస్తాన్‌లోమార్షల్ లా పొడిగింపు

కరాచీ: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇక్కడొక లాయర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ మార్షల్ లా మరికొంతకాలం కొనసాగుతుందని చెప్పారు.

బోటుమునిగి ఐదుగురిమృతి

కలకత్తా; సుమారు 70 మందిని తీసుకొని పోతున్న ఒకబోటు మొన్న మునగ్గా ఐదుగురు చనిపోయారు.

చైనా ఎవరికీ ప్రమాదకరంగా ఉండదని చౌ

పెకింగ్: చైనాప్రధాని చౌఎన్‌లై చైనా జాతీయ దినోత్సవసందర్భంగా మొన్న ప్రసంగిస్తూ చైనా ఎవరికీ ప్రమాదకరంగా పరిణమించదన్నారు చైనా శాంతియుత సహజీవనాన్ని వాంఛిస్తుందని ఆయనన్నారు.

అవిశ్వాసతీర్మాన అనుమతికై మైసూరివారి విజ్ఞప్తి

బెంగుళూరు: మైసూరు కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకునిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అనుమతించవలసిందిగా మైసూరుకాంగ్రెసు లోని భిన్నవాదులు అధిష్ఠాన వర్గాన్ని కోరారు.

చైనా-బర్మా సరిహద్దుఒప్పందం

పెకింగ్: ప్రధాని చైనా-బర్మా దేశాలమధ్య సరిహద్దుసంధిపై ఉభయ దేశాల ప్రధానమంత్రులు- చౌఎన్‌లై ఉను- సంతకాలుచేసినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించినది. ఉభయ నాయకులు సంధి సంతకాల సందర్భంగా ప్రసంగిస్తూ చైనా-బర్మా ప్రజల స్నేహసంబంధాల్ని ప్రస్తావించారు

పిల్లలపట్ల శ్రద్ధ, వృద్ధులపట్ల నిరాదరణ!

న్యూఢిల్లీ: నిన్న ప్రకటించబడిన భారత ప్రభుత్వ దిగుమతి విధానాలలో పిల్లల ఆహారందిగుమతికి ఎక్కువ అవకాశం కల్పించబడింది గానివృద్ధుల కృత్రిమ పండ్ల దిగుమతి తగ్గించబడింది ప్రభుత్వోద్యోగులు సర్వోదయ ఉద్యమంలో పాల్గొనాలని శ్రీ వినోబా భావే

ఇందోర్: ఆచార్య వినోబాభావే యిక్కడొక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులు తన సర్వోదయ ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. దేశంలో పార్టీరహిత సమాజాన్ని నెలకొల్పాలని పునరుద్ఘాటించారు.

టి. యన్. యల్. సి. పరీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 3

బేసిక్, నాన్-బేసిక్ విభాగాలకు చెందిన టి. యన్. యల్. సి. పరీక్ష 1961 మార్చి ఆఖరు వారంలోగానీ లేక ఏప్రిల్ మొదటి వారంలోగానీ జరుగవచ్చునని, పరీక్ష జరిగే నికరమైన తేదీలు తరువాత ప్రకటింపబడుతాయనీ ప్రభుత్వ పరీక్షల కమీషనరు కార్యదర్శి తెలియజేస్తున్నారు.

గత పరీక్షలకు హాజరైతప్పిన అభ్యర్థులు మరల కూర్చొనదలచితే పరీక్ష ఫీజు పెనాల్టీ లేకుండా 15-10 60 లోపున, 16-10-60 నుంచి 31-10-60 వరకు 1 రూపాయి పెనాల్టీతోను లైబ్రరీలో చెల్లించవలెను దరఖాస్తులు ఆయా ప్రాంతాలకు చెందిన తగు అధికారులద్వారా ప్రభుత్వ పరీక్షల కమిషనరు కార్యాలయానికి 10-11-60 నాటికి అందజేయాలి.

రాకపోకలు

విద్య, రవాణా శాఖమంత్రి శ్రీ ఎస్ బి.పి. పట్టాభిరామారావు అక్టోబరు 7వ తేదీ మధ్యాహ్నం 1-30 గంలకు విమానంలో మద్రాసునుంచి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

కార్మిక వివాదం

హైదరాబాద్, అక్టో 3

గుంటూరు నేషనల్ టుబాకో కంపెనీ యజమానులకు, పనివారికి మధ్య, 32 మంది ఆడపనివారి క్లెయిం విషయంలో పారిశ్రామిక వివాదం ఏర్పడినందువల్ల ఈ వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానం తీర్పుకు పంపటం జరిగింది.

శాసనసభ స్పీకరు శ్రీ కాళేశ్వరరావు నేటిసాయింత్రం ఆరుగంటలకు హనుమాన్ పేట్లిలోని థియోసాఫికల్ సొసయిటీ హాలులో "విశ్వ విద్యాలయాలలో బోధనాభాష" అనే అంశంపై ప్రసంగిస్తారు.

'ప్రభుత్వ కృషికి ప్రకృతితోడ్పాటవసరం'

శ్రీ నూకల రామచంద్రారెడ్డి వివరణ

జగిత్యాల, అక్టోబరు 3

కరీంనగరం జిల్లా అధికారులపరిశీలించుటకై పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి సెప్టెంబర్ 20న సాయంత్రం జగిత్యాలకు విచ్చేశారు. ఆయనకు స్థానిక ఇన్‌స్పెక్షన్ బంగ్లాలో అధికారులు అనధికారులు ఘనస్వాగతమిచ్చారు.

అల్పాహార విందు తర్వాత శ్రీ డి. హన్మంతరావు (ఎం ఎల్ ఏ) కాంగ్రెసు ఆఫీస్‌లో ఏర్పరచిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో మంత్రిగారు పాల్గొన్నారు. ఈ సమావేశమునకు పలుగ్రామాల సర్‌పంచులు, పురప్రముఖులు, కాంగ్రెస్ కార్యకర్తలు రెండువందలమందివరకు హాజరయ్యారు. మంత్రికి చేనేత కాంగ్రెస్ పజాన, కరీంనగరం జిల్లా వీవర్స్ కాంగ్రెస్ పజాన, గౌడ జనసంఘ పజాన, హరిజన సంఘం పజాన, చర్మ పారిశ్రామిక సహకార సంఘపజాన, పూలమాలలు వేసిరి. శ్రీ వనమాల లక్ష్మణ్ కార్యకర్తలను మంత్రిగారికి పరిచయముచేసి తాలూకాలోని కాటక పరిస్థితుల నెదుర్కొనుటకు తగు వ్యవస్థలు చేయవలసినదిగా కోరారు.

శ్రీ డి. హన్మంతరావు స్వాగత వాక్యములు పలికిన తర్వాత మంత్రి ఉపన్యసించుతూ రాయలసీమకన్న తెలంగాణ ప్రాంతము కొంత మెరుగ్గా వుందనీ, అక్కడి జామ పరిస్థితి తీవ్రముగా వుందనీ పశుగ్రాసానికి అడవుల నుండి గడ్డి సరఫరా చేయబడుతున్నదనీ నీళ్ళుకూడ వేలరూపాయల ఖర్చుతో లారీలద్వారా అందించబడుచున్నదని తెలిపారు. కరీంనగరు జిల్లాలో కరువు నెదుర్కొనుటకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ, అప్పుడే ఈ జిల్లాకు బర్మా బియ్యం సరఫరా చేయబడినవనీ, అనతి కాలములోనే ఈ పట్టణములో సౌకధాన్యపు దుకాణాలు ఏర్పరచబడుతవనీ తెలుపుతూ, కరువు నివారణ పనులు కూడా చేపట్టబడగలవన్నారు. బావులు త్రవ్వుకోటానికి, మరమ్మతులు చేసుకోటానికి పేదరైతులకు డబ్బు కేటాయించబడినదన్నారు. కలెక్టర్‌తో అన్ని విషయాలు తెలుసుకొనిముందు పనులు ప్రారంభించబడగలవు కాబట్టి ప్రజలు ఆందోళనపడనవసరము లేదన్నారు. ప్రజలు అర్జీలుపెట్టుకొనిప్రభుత్వము చుట్టూతిరిగే రోజులు పోయినవన్నారు. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల సౌకర్యార్థమై రూపొందించిన ప్రణాళికలను ప్రజానీకానికి విశదపరచి ఆ సౌకర్యాలను విరివిగా ఉపయోగించుకోవలసినదిగా గ్రామ గ్రామానికి, యింటింటికితిరిగి చెప్పుదున్నారన్నారు ఈలక్ష్యముతో శేషానుకరువు కాటకాలనుండి ప్రజలను రక్షించటానికి ప్రభుత్వము నిర్ణయించుకున్న విషయాలను వారి దృష్టికి తెచ్చుటకై ఇచ్చటికి వచ్చానన్నారు. రాయలసీమలోను తెలంగాణలోను ఇప్పుడిప్పుడు వర్షాలు కురియుటమువల్ల రెండవ పంటకాగలదని తన ఆశాభావాన్ని తెలిపారు. ప్రభుత్వ కృషితోపాటు ప్రకృతితోడ్పాటుకూడా అవసరమన్నారు. తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలుద్దేశిస్తు నేడు కాంగ్రెస్ పార్టీకి మించిన మరొకపార్టీ దేశంలోలేదనీ, కాంగ్రెస్ ప్రజలమన్నలన బడసినదన్నారు. కాంగ్రెస్‌ను పటిష్ఠం చేయవలసిన బాధ్యత యువకులందరిపైన కలదని అంటూ ఈప్రాంతం తనకు కొత్త కాదనీ, బుగ్గారం గత ఉప ఎన్నికల సందర్భంతో అతను రాయికల్ ప్రాంతంలో ఒక నెల వున్నాననీ తనకు యిక్కడి సంగతులు బాగా తెలుసుననీశాసనసభ్యుడు శ్రీ డి. హన్మంతరావు, పార్లమెంటు సభ్యులు శ్రీఎం రంగారావు చాలా ఉత్సాహవంతులు. అనుభవపరులు, కాబట్టి వారితో కార్యకర్తలు సహకరించి పనిచేసిన తాలూకా సౌభాగ్యవంతం కాగలదన్నారు.

రాష్ట్రంలో ప్రజారోగ్యం

ఆగస్టు నెల సమీక్ష

హైదరాబాద్, అక్టో 3

విశాఖపట్నం జిల్లాలో మాత్రం కలరా అక్కడక్కడా పొడచూపింది. మొత్తంమీద 11 మందికి సోకింది. అందులో ఐదు ప్రమాదమైనవి. ప్రజారోగ్యశాఖ సిబ్బంది కలరా నిరోధకానికి తీసుకోదగు చర్యలన్నీ తీసుకున్నది. మలేరియా వ్యాధి సోకిన వారిసంఖ్య గత మాసంకంటెతక్కువే అయినా మొత్తంమీద ఆంధ్రప్రాంతం అన్ని జిల్లాలలోని వ్యాపించింది. గత నెలలో సోకిన వారిసంఖ్య 185 కాగా అందు మరణించినవారు 50 మంది. అగస్టులో 141 మందికి సోకితే 46 మంది మరణించారు. ఈ నెలలో 8 18 ప్రాథమిక టీకాలు, 10015 రెండోసారి టీకాలు వేశారు.

ఈ నెలలోకూడా ప్లేగు వ్యాధి నుంచి రాష్ట్రం దూరంగానేవుంది.

ఆగస్టులో నల్గొండజిల్లా భువనగిరి తాలూకా సమితిలోను కొత్తగా ఎన్నుకున్న గ్రామాలలో వరంగల్లు ప్రాంతీయ పోషక ఆరోగ్యాధికారిచే పోషక పరిశీలనలు రెండు నిర్వహించబడినవి అలాగే గుంటూరు ప్రాంత పోషక ఆరోగ్యాధికారిచే నెల్లూరుజిల్లా తోటపల్లి గూడూరు పంచాయతీ సమితి బ్లాకు సమితిలోని గ్రామాలలోనూ, కర్నూలు ప్రాంత అధికారిచే చిత్తూరు జిల్లా కలికిరి పంచాయతీ సమితి బ్లాకులోని గ్రామాలలోనూ పై పరిశీలనలు కొనసాగించ బడ్డాయి.

ప్రజారోగ్యశాఖ కార్యాలయంలో వున్న కేంద్ర పోషక సర్వీసు లేబొరేటరీ పని చురుకుగా సాగిపోతున్నది. "లాట్టేషన్ గ్రోడ్ స్టడీస్" అనే పేరుతో ఒక కొత్తపథకం ప్రారంభించబడినది.

బి. సి. జి. టీకాల కార్యక్రమం విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, వరంగల్లు, హైదరాబాదు జిల్లాలలో బాగా కొనసాగించబడింది. 240587 మందిని పరీక్షించి అందులో 87349 మందికి టీకాలు వేశారు. పై జిల్లాలలోనేగాక హైదరాబాదు, సికింద్రాబాదునగరాలలోని పాఠశాలలలోనూ ప్రసూతి చికిత్సాలయాలలోనూ బి.సి.జి ఉద్యమం నిర్వహించబడుతున్నది.

జూన్‌లో ప్రారంభించిన డి.డి.టి. చల్లే కార్యక్రమం నిజామాబాదు, ఆరకు లోయలలో తప్ప రాష్ట్రంలోని తతిమ్మా యూనిట్లన్నింటిలోనూ జరిగిపోతున్నది. మొదటిసారి చల్లేపని దాదాపు అన్ని యూనిట్లలోను పూర్తయింది.

మలేరియా నివారణలో అంత్యదశకు కారణ భూతమైన సర్వియలెన్స్ ఆర్జనైజేషను విషయంలో, రాష్ట్రంలోవున్న ఐదు ప్రాంతాలకు ఇన్‌స్పెక్టర్లను ఎన్నుకునే పని ముగిసింది. ఒక్కొక్క యూనిట్‌కు 25 మంది ఇన్‌స్పెక్టర్లు, 100మంది వర్కర్లు నియమించబడినారు. యూనిట్, సబ్ యూనిటుస్థాయిలలోమలేరియా అధికారులచే ఎన్నుకోబడిన అభ్యర్థులందరికీ వారం రోజుల శిక్షణ ఇవ్వబడుతుంది. ఈసంస్థ 4, 5 సంవత్సరాల పాటు పనిచేస్తూవుండి ఈ పథకం ప్రాథమిక దశను పూర్తిగావిస్తుంది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ ఆగస్టులో 194 కుటుంబ నియంత్రణాలయాలుపనిచేస్తున్నాయి మొత్తంమీద సలహాకోసం 8420మంది వీటిని సందర్శించారు. అందులో 200 మందిని నీర్వీర్యం విరుగుడికి సంబంధించిన చికిత్సకోసం ఆసుపత్రులకు పంపారు.

కాంగోకు ఇండోనీషియా దళాలు

లియోపాల్డువిల్లి, అక్టోబర్ 3

1150 మంది గల ఇండోనీషియా సైనిక పటాలాలుకాంగోలోని సమితి దళాలలో భాగంగా పనిచేయుటకు ఇక్కడికివచ్చాయి.



జంతువులతో కూడిన రెండవ సోవియట్ అంతరిక్ష నౌక ఫొటో.

అమెరికా ప్రయోగించిన "డిస్కవరర్" ఉపగ్రహం ముక్కును ఐసెన్‌హోవర్ పరిశీలిస్తున్నప్పటి ఫొటో.

కమ్యూనికేషన్ల స్పుత్నిక్‌ను ఆ మధ్య అమెరికా ప్రయోగించినది. దీ లోనికి సందేశాల్ని భూమినుండి పంపవచ్చు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ లలో మిడుతలదండు

భోపాల్, అక్టోబర్ 3

ఒకటిన్నరమైళ్ళ పొడవు, మైలు వెడల్పున ఆకాశంలో ఎగురుతూమిడతలుపంటలమీదకు దాడివెడలే ప్రమాదం ఇప్పుడు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, మోరెనా జిల్లాలనుండి రాజస్థాన్ ప్రాంతంలోకి ప్రవేశించిందని తెలియవచ్చింది.

మరోరెన్నర మైళ్లపొడవు మైలు వెడల్పునగల మరో మిడతలదండు మొన్ననే యీప్రాంతాల్లో పంటల మీద వ్రాలింది. రాత్రింబగళ్ళు యీ మిడుతలదండును నిర్మూలించడానికి క్రిమిసంహార కాషధాన్ని వాడుతున్నారు.

మిడతలదండులోని ఒక భాగం యు.పి లోని ఝాన్సీ వైపుకు నడిచింది.

మహారాష్ట్రంలో రేవర్ తాలూకాలోని ఆరు గ్రామాలపై దాడిచేసిన మిడుతలదండులో 80శాతాన్ని నాశనంచేశారు.

70 గ్రామాలలో పంటల ధ్వంసం

తికామ్‌గర్ జిల్లాలోని నివారి జతారా తికామ్‌గర్ తహసీళ్ళలో మిడుతల దండ్లవల్ల నువ్వులు జొన్న మినప తదితర పంటలు 70 గ్రామాలలో పూర్తిగా ధ్వంసమైనవని భోపాల్ ప్రజాసోషలిస్టు నాయకుడు ఎల్. ఎన్. నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

(మొదటి పేజి తరువాయి)

రణ ప్రారంభమైనప్పటినుంచీ మారుఎ చెందుతూనేవుంది. ఈనాడు ప్రజల ఆర్థిక స్థితిగతులకు అత్యంత ప్రాధాన్యం యిస్తున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గృహ పారిశ్రామికులు, యితర వృత్తులు, నిరుద్యోగులైతే చేస్తున్న పనీ మొదలైనవన్నీ సేకరిస్తారు. ఒక కుటుంబంలోని వ్యక్తులందరి సమాచారం విడివిడిగానే గాక మొత్తం కుటుంబంయొక్క సమాచారం సేకరించబడుతుంది. తొల